సెప్టెంబర్ 2014

# LEISA INDIA

# లీసా ఇండియా

తెలుగు ప్రత్యేక ప్రచురణ

***Magazine on Low External Input Sustainable Agriculture***
***Compilation of Selected translated articles into Telugu***

తక్కువ బాహ్య ఉత్పాదకాలను ఉపయోగించి చేసే సుస్థిర వ్యవసాయ పత్రిక
తెలుగులోకి అనువదించిన కొన్ని వ్యాసాల సంకలనం



# లీసా ఇండియా

**సెప్టెంబర్ 2014, సంచిక 2**

ఈ సంచికలో వ్యాసాలు లీసా ఇండియా పత్రికలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాల నుండి ఎంపిక చేయబడ్డవి.



**ఎ.యమ్.ఇ. ఫౌండేషన్**

నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్,
రెండవ ఫేస్, బనశంకరి, బెంగళూరు – 560085
ఫోన్ : +91 080 26699512
+91 080 26699522
ఫ్యాక్స్ : +91 080 26699410
email: amebang@giasbg01.vsnl.net.in



**లీసాఇండియా** ఆంగ్లంలో లీసా ఇండియా పత్రికను ఎ.యమ్.ఇ. ఫౌండేషన్ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు.

**చీఫ్ ఎడిటర్** కె.వి.యస్. ప్రసాద్

**మేనేజింగ్ ఎడిటర్** టి.యమ్. రాధ

**అనువాదం** సుగుణశ్రీ మద్దాల

**అనువాద సమన్వయం** అరుణకుమార్ శివరాయ

**అడ్మినిస్ట్రేషన్** రుక్మిణి జి. జి.

**డిజైన్ లేఔట్** ఫణి కిషోర్, జగదీష్

**ముద్రణ** స్పాన్ ప్రింట్, బెంగళూరు

**కవర్ ఫోటో** సుస్థిరమైన పద్ధతులలో కూరగాయల పెంపకం

**ఫోటో** ఎ.యమ్.ఇ.ఎఫ్

**లీసా మేగజైన్**
**ఇతర ఎడిషన్లు**
లాటిన్ అమెరికన్, వెస్ట్ ఆఫ్రికన్, బ్రెజిలియన్ మరియు చైనీస్ ఎడిషన్

**లీసా ఇండియా మేగజైన్**
**ఇతర ప్రాంతీయ ఎడిషన్లు**
హిందీ, ఒరియా, తమిళ్, కన్నడ, మరాఠీ, పంజాబీ



ఈ మేగజైన్ నందలి అంశములు సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు.

ఈ మేగజైన్‌లోని ఆర్టికల్స్‌ను ఫోటోకాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.



మిసెరియార్ వారి తోడ్పాటుతో ఎ.యమ్.ఇ.ఎఫ్. వారిచే ప్రచురితం


## లీసా LEISA www.leisaindia.org

లీసా అంటే తక్కువ బాహ్య ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ, పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారతను సాధించి భవిష్యత్తును నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతేకాక భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్థ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచటం లీసా యొక్క ప్రధాన ఉద్దేశ్యం. లీసా అనునది ఒక భావన, ఒక విధానం మరియు ఒక రాజకీయ సందేశం.

## ఎ.యమ్.ఇ. ఫౌండేషన్ AMEF www.amefound.org

ఎ.యమ్.ఇ. ఫౌండేషన్ దక్కన్ పీఠభూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి అనుభవాలను పంచుకుంటుంది.


ధర్మకర్తలు

చైర్మన్ : డా. ఆర్. ద్వారకీనాథ్
కోశాధికారి : శ్రీ బి.కె. శివరాం
సభ్యులు : డా. విఠల్ రాజన్, డా. ఎన్. జి. హెగ్డే
ప్రొ॥ వి. వీరభద్రయ్య, డా. ఎం. మహదేవప్ప,
డా. టి.ఎం. త్యాగరాజన్, శ్రీ చిరంజీవ్ సింగ్, ఐ.ఎ.ఎస్
డా. ఎ. రాజన్న
ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ : కె.వి.ఎస్. ప్రసాద్


## మిసెరియార్ MISEREOR www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై 1958లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ 50 ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూ ఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలో ఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో - చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

ప్రియ పాఠకులారా,

మేము తెలుగు సంపుటిని ప్రతి 3 నెలలకొకసారి ప్రచురించగలగడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. మా పాఠకులకు మరింత తరచుగా మేము ఈ సేవను అందించడానికి తోడ్పడిన మిసెరియార్ సంస్థకు మా ధన్యవాదాలు.

ఇది అంతర్జాతీయ కుటుంబ సేద్య సంవత్సరం. కుటుంబ సేద్య రైతుల చొరవలు, ప్రయత్నాలు, విజయాలను అభినందించే సంవత్సరం. ఒక జాతి ఆహార భద్రతకి, అధిపత్యానికీ కుటుంబ సేద్య రైతులే ఆయువుపట్టు. వారిని గుర్తించవలసిన సమయం ఇదే. వారికి సముచితమైన గౌరవం, గుర్తింపు ఇవ్వవలసిన సమయం ఇదే. ఈ సంచిక ప్రత్యేకంగా శ్రీవరి సాగు విస్తరణ, ఉమ్మడి మార్కెటింగ్ చొరవలు, రైతులలో అవగాహన పెంచే ఐ.సి.టి సాధనాల వినియోగం, భాగస్వామ్య పద్ధతులలో చిన్న రైతుల యొక్క పర్యావరణహితమైన వ్యవసాయ చొరవల విస్తరణ వంటి అంశాల మీద దృష్టి పెట్టింది.

మన పరస్పర స్పందనలు ఇలాగే కొనసాగాలని మేము ఆశిస్తున్నాము. మీ రైతు మిత్రులలో ఎవరైనా ఈ పత్రికను చదవాలని మీరు అనుకుంటే, దయచేసి వారి పూర్తి చిరునామా మాకు పంపగలరు. ఈ పత్రికను వారికి పంపడం మాకు ఎంతో ఆనందదాయకం.

సంపాదకులు




చిన్నకారు రైతులు – పెద్ద మార్పు ........................జాకీర్ హుసేన్... **4**

ఆక్స్ ఫామ్ నోవిబ్ అండ్ హివోస్ అనే సంస్థ వ్యవసాయ జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి విలువైన ఆధారాలను మరియు అంతఃదృష్టిని పంచి యిచ్చే లక్ష్యంతో వ్యవసాయ జీవ వైవిధ్య సంబంధిత జ్ఞాన సముపార్జన కోసం అగ్రికల్చరల్ బయోడైవర్సిటీ నాలెడ్జ్ ...



దేవ్ పస్లీ – గిరిజన రైతుల సహకార సంస్థ ..............రాఘవేంద్ర డూబే... **8**

ఉమ్మడి కార్యచరణతో చేపట్టే మార్కెటింగ్ చొరవలు సాధారణంగా మధ్యవర్తుల, దళారుల ప్రమేయాన్ని తప్పించి, రైతులకు వచ్చే ఆదాయాన్ని పెంచుతాయి. గుజరాత్‌లోని గిరిజన వర్గాల ఆదాయాన్ని మెరుగుపరచడంతో పాటు వారి సామాజిక జీవనాన్ని కూడా ఎంతో ప్రభావితం చేసిన దేవ్ పస్లీ రైతు సహకార సంస్థ ఇటువంటి ప్రయత్నాలలో ఒకటి...



పొద్దుపొడుపు – దారి చూపిన శ్రీవరిసాగు................. అమితేష్ చంద్ర **13**

పశ్చిమ బెంగాల్ రైతులు శ్రీ వరి సాగు పద్ధతిననుసరించి అధిక దిగుబడి పొందుతున్నారు. ఆహారభద్రత లాంటి అభివృద్ధి అంశాలను వుద్దేశించి వ్యాపార సంస్థలు కూడా అర్ధవంతమైన పాత్ర పోషించగలవని సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పోన్సిబిలిటీ) ...



ఈ–అరిక్ కేంద్రం............................................ ఆర్. శరవణన్ **17**

సమాచారాన్ని అందుకోవడం మరియు విజ్ఞానాన్ని పంచుకోవడాన్ని మెరుగైన రీతిలో అందుబాటులోకి తేవడానికి ఐ.సి.టి. ఆధారిత వ్యవసాయ విద్య వ్యవసాయ వర్గాలకు సాధికారతనిచ్చే అవకాశాన్ని కలిగివుంది. ఈశాన్య భారత దేశంలో ఉన్న ...



చీడపీడల యాజమాన్యానికి వృక్ష కషాయాలను తయారు చేస్తున్న రైతులు

# చిన్నకారు రైతులు - పెద్ద మార్పు

జాకీర్ హుసేన్, జి.వి.రామాంజనేయులు, జి.రాజశేఖర్ మరియు జి.చంద్రశేఖర్

**ఆక్స్ ఫామ్ నోవిబ్ అండ్ హీవోస్ అనే సంస్థ వ్యవసాయ జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి విలువైన ఆధారాలను మరియు అంతఃదృష్టిని పంచి యిచ్చే లక్ష్యంతో వ్యవసాయ జీవ వైవిధ్య సంబంధిత జ్ఞాన సముపార్జన కోసం అగ్రికల్చరల్ బయోడైవర్సిటీ నాలెడ్జ్ ప్రోగ్రామ్** (agrobiodiversity@knowledged) **అనే ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. రైతులకు, ప్రకృతికి, ఆహార మరియు పోషకాహార భద్రతను కలుగజేస్తూ, ప్రజలను మరియు వారి జ్ఞానాన్ని, వారి ఇష్టాలను గుర్తించే విధంగా, ఎక్కువ పెట్టుబడి పెట్టి చేసే ప్రధానస్రవంతి వ్యవసాయ విధానాల నుండి జీవ వైవిధ్య ఆధారిత విధానాలకు మరల్చడానికి దోహదం చేయడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. వ్యవసాయ సంబంధిత రసాయనాల ఉత్పత్తి పదార్థాల (ఇన్పుట్స్)పై అధిక స్థాయిలో, అమితంగా ఆధారపడి వుండే పరిస్థితిని - ముఖ్యంగా సన్నిహితంగా అల్లుకుపోయి ఉండే వ్యవస్థ (క్లోజ్ నెట్ వర్క్స్)లతో కలిసి పనిచేస్తూ వుండే రైతు కుటుంబాలకు - ఇటువంటి అవసరాన్ని వెనక్కి మరల్చే ఉద్దేశ్యంతో - భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (సి.ఎస్.ఏ) (సుస్థిర వ్యవసాయ కేంద్రం) గడించిన అనుభవాలతో తేటతెల్లంగా వివరించబడింది.**

ఆంధ్రప్రదేశ్‌లో చిన్నకారు రైతులు రాష్ట్రంలో ఉన్న రైతులలో అధిక మొత్తం సంఖ్యలో ఉండి, తీవ్రమైన మరియు దీర్ఘకాలంపాటుగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత 18 ఏళ్లలో 35,000కు మించి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు - సేద్యం కోసం బయటనుండి లభించే ఉత్పత్తిపదార్ధాలపై అధికంగా ఆధారపడివుండడంతో విపరీతంగా చేసిన అప్పుల మూలంగా చాలామంది ఈ దారుణానికి ఒడిగట్టారు. చీడ, పీడలు ఒక సమస్యే అని చాలామంది రైతులు అంగీకరిస్తారు. అయితే అనేకమంది రైతుల విషయంలో ప్రధానసమస్య ఈ చీడ, పీడలు కాక క్రిమి సంహారక మందుల వాడకం వారికి ఒక దురలవాటుగా మారడమే అసలు కారణం అన్న విషయం సి.ఎస్.ఏ. సంస్థ వారు గ్రహించారు. క్రిమిసంహారక మందులు చాలా ఖరీదైనవి, రైతులు, వారి కుటుంబాల ఆరోగ్యానికి హానికరమైనవి, జీవావరణ సమస్యలను సృష్టిస్తాయి, అన్నింటికంటే ముఖ్యంగా ఇవి చీడపీడల సమస్యను పరిష్కరించలేవు. ఎంత ఎక్కువగా క్రిమిసంహారక మందులను ఉపయోగిస్తే, అంత ఎక్కువగా జీవావరణ విధానాన్ని చెడగొట్టడం జరుగుతుందన్నమాట. అలాగే ఈ చీడ, పీడల సమస్య కూడా మరింత తీవ్రంగా తయారు అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో అనేక రైతు కుటుంబాలు ఇటువంటి అనుభవాన్ని ప్రత్యక్షం గా చవిచూసాయి. ఈ సమస్యను పరిష్కరించడం ఒక తక్షణ, అత్యంత అవసరంగా పరిణమించిది. రైతులు, ఎన్.జి.ఓ.లు (ప్రభుత్వేతర సంస్థలు) మరియు ప్రభుత్వం కూడా ఉమ్మడిగా ఎన్.పి.ఎమ్., (పురుగుమందులు లేని చీడపీడల యాజమాన్యం - నాన్‌పెస్టిసైడల్ మేనేజ్‌మెంట్) పద్ధతుల వినియోగాన్ని విస్తృతం చేసే ఒక సమర్ధవంతమైన వ్యూహాన్ని రచించారు.

పురుగుమందులు లేని చీడపీడల యాజమాన్యానికి ఒక విప్లవాత్మకమైన మార్పు అవసరమైంది. మొదటి అడుగు: చీడపీడలను నిర్మూలించడం కోసం క్రిమిసంహారక మందుల వాడకం ఆపివేసి, సమగ్ర పంట విధానాలను అనుసరించడం. అలాగే స్థానిక వనరులను వినియోగించే పద్ధతులను అనుసరిం చడం. ఈ మార్పును తీసుకురావడానికి సి.ఎస్.ఏ. రైతు కుటుంబాలతో కలిసి వారికున్న అవగాహన, ప్రావీణ్యాలను పెంచుకుంటూ పనిచేస్తుంది. ఈ ఎన్.పి.ఎమ్. అనేది 1980ల తొలిదశలో అభివృద్ధి పరచబడి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సమర్ధవంతమైనదని ఋజువైంది. ఈ ఎన్.పి.ఎమ్. వెనుక వున్న మూల సిద్ధాంతం రైతులకు పురుగుల జీవ శాస్త్రం మరియు వాటి ప్రవర్తనల గురించి, పంటల జీవావరణ వ్యవస్థ గురించి వారికి స్వతహాగా ఉన్న పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలని పెంచి, మరింత అవగాహన కల్పించేలా శిక్షణనివ్వడం.

వారి భూములలోనే నివసిస్తూ ఉండే, వారు సేద్యం చేసే అన్ని పంటలతోనూ దగ్గర సంబంధం కలిగివున్న రైతు కుటుంబాలకు ఈ ఎన్.పి.ఎమ్. అనేది ఒక సహేతుకమైన వ్యూహం వంటిది. భూమికి సమీపంలోనే భౌతికంగా వారికుండే సాన్నిహిత్యం అంటే రైతు కుటుంబాలు తరచుగా దానిని గురించి, దాని స్వభావం పైనా పూర్తి అవగాహన కలిగి వుండడమే అన్న మాట. అంతేకాక, వ్యవసాయ రసాయనాలకు గురవడం వల్ల వెంటనే కుటుంబ సభ్యులందరి ఆరోగ్యానికి తాము పీల్చే గాలి, వారి శరీరం మరియు తీసుకునే ఆహారం ద్వారా కలిగే హానీ, ప్రమాదాలు గురించి కూడా ఈ రైతు కుటుంబాలకు తెలిసివుంటుంది.

2001లో ఆంధ్రప్రదేశ్‌లో 12 గ్రామాలలో చీడ, పీడల నివారణపై అవగాహనను పెంచడానికి రైతులకు తోడ్పడే ఉద్దేశ్యంతో సి.ఎస్.ఏ. సంస్థ ఫార్మర్ ఫీల్డ్ స్కూల్స్ (ఎఫ్.ఎఫ్.ఎస్ - రైతు క్షేత్ర పాఠశాలలు)ను నెలకొల్పింది. ఈ ఎఫ్.ఎఫ్.ఎస్.ల ద్వారా రైతు కుటుంబాలు తమ వ్యవసాయ జీవావరణ వ్యవస్థ గురించి తెలుసుకుని, అర్ధం చేసుకుని, నేర్చుకుని, దానికి తగ్గట్టుగా వారు ఏఏ పంటలను, ఏ పంట తరువాత ఏ పంట వేసుకోవాలి అన్న ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. ఈ పథకం ఈనాడు రమారమి దాదాపు 11,000 గ్రామాలలో విస్తరించబడి ఉంది.

భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా క్రిమిసంహారక మందులను వాడుతూ ఉండేది. కానీ, ఈ రోజు ఈ వాడకం అతి తక్కువ స్థాయిలో ఉంది. గత ఆరు సంవత్సరాలలో ఈ రసాయనిక క్రిమిసంహారక మందులను వాడడం మానివేసిన గ్రామాలలో ఇంతవరకు చీడ, పీడలు ఒక్కసారిగా విజృంభించడం, వ్యాప్తిచెందడం జరగలేదు, అలాగే రైతుల దిగుబడి కూడా ఏమీ తగ్గలేదు.

## ఈ కార్యక్రమాన్ని విస్తృతం చేసే వివిధ మార్గాలు

శ్రేష్టమైన పద్ధతులను విస్తృతపరచుకోవడం ఎలా అనేది అభివృద్ధి సంబంధిత వర్గాలలో నిరంతరం తలెత్తే ప్రశ్నలలో ఒక ముఖ్యమైన ప్రశ్న. ఇది ఎలా సాధించవచ్చు అనే విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో క్రిమిసంహారక మందులపై చోటుచేసుకున్న ఆలోచనా విధానంలో వచ్చిన విపరీతమైన మార్పు ఒక మంచి నిదర్శనం.

విజయవంతమైన ప్రయత్నాలను, వాటికి మూలాధారమైన సిద్ధాంతాలను విస్తరించడం, అనుసరించడం మరియు కొనసాగించడం ద్వారా సి.ఎస్.ఎ., కాలక్రమేణా, వివిధ ప్రాంతాలలో అనేకమందికి చేరువవ్వగలిగింది. కనిపెట్టిన వాటినే తిరిగి కనిపెట్టడానికి బదులు, మేము ఒకసారి కనిపెట్టినదానినే మళ్ళీ మళ్ళీ ఉపయోగిస్తూ, కొత్తగా కనిపెట్టడాన్ని సాధనచేస్తూ దానినుండి నేర్చుకుంటూ ఉంటాము. ఈ ప్రక్రియను చేపట్ట కుండా ఉండడం వల్ల, అధిక సంఖ్యలో విలువైన అనుభవాలు చెల్లాచెదురుగానే, ''చెదురుముదురుగా విజయవంతమైన ద్వీపాలు'' గానే మిగిలిపోతాయి.

విజయ గాథలు వివిధ రీతులలో ప్రాచుర్యం పొందుతాయి. కొన్ని సందర్భాలలో అవి ఒక్కసారిగా వ్యాప్తిచెందుతాయి. లేదా విజయవంతమైన కార్యక్రమాలను ఇతర ప్రాంతాలలో వ్యాపింప చెయ్యడానికి ప్రభుత్వం లేదా ప్రభుత్వేతర సంస్థలు నేరుగా రంగంలోకి దిగుతాయి. మరికొన్ని సందర్భాలలో అట్టడుగు స్థాయి ఉద్యమాలు ఈ ఆలోచనలను, పద్ధతులను ముందుకు తీసుకువెడతాయి. సి.ఎస్.ఏ. అనుభవంలో వారి భావనలను పద్ధతులను వ్యాప్తిచెయ్యడానికి రెండు వ్యూహాలు అవలంభించడం జరిగింది. అవి : ఎన్.జి.ఓ.లు మరియు ప్రభుత్వం మధ్య సహకారం, కలిసి పనిచేయడం మరియు ఎన్.పి.ఎమ్. అనే భావనను ఆచరించిన రైతులు తమంతట తాముగానే ఈ భావనను వృద్ధి చేసి స్థానిక పరిస్థితులకి తగినట్లుగా అన్వయించుకోవడం.

## రైతు నుండి రైతుకు

రాష్ట్రంలో తీవ్రమైన దుస్థితిలో ఉన్న రైతులందరికి ఒక ఆశాకిరణంగా అవతరించిన పునుకుల గ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లాలో ఒక చిన్న గిరిజన గ్రామం. పునుకుల గ్రామం క్రిమిసంహారకాల రహితగ్రామంగా 2003లో అధికారికంగా ప్రకటింపబడింది. ఇక్కడ రైతులు చీడపీడల నిర్మూలనకు ప్రత్యామ్నాయ వ్యూహాలను అవలంభించి అభివృద్ధిలో మరొక కొత్త స్వరూపానికి మార్గనిర్దేశకులుగా, నావికులుగా అవతరించారు. పురుగుల జీవిత భ్రమణాన్ని, జీవన క్రమాన్ని అర్థంచేసుకున్న దానిపై ఆధారపడి క్రిమికీటకాదుల నివారణకు ఒక సూక్ష్మమైన మరియు ఖర్చు తక్కువ పద్ధతిని అభివృద్ధి చేయడంతోపాటు ప్రాంతీయంగా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరింపచేయడంలో వారు నిపుణులయ్యారు. వారి విజయాన్ని సమాచార మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం చేయగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని ఈ విధానాన్ని మరింత అభివృద్ధి చేయవలసి ఉందని నచ్చచెప్పడం జరిగింది.

ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులచే ఈ విధానాలు విజయవంతంగా అమలుచేయబడుతున్నాయన్న విషయాన్ని గ్రహించి, దీనిని మరింతగా పెంపొందించడానికి ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రవేశపెట్టడానికి ప్రేరేపించబడింది. అయినప్పటికి విధానాలను క్రిందస్థాయినుండి పైకంటా పెంపొందించుకునే వ్యూహానికి కూడా ఇది ఒక ఉదాహరణ. ఎన్.పి.ఎమ్. రాష్ట్రంలో విస్తృతంగా వ్యాప్తి చెందడానికి ఒక రైతునుండి మరొక రైతుకు సమాచారం, పరిజ్ఞానం సమాంతరంగా సాగడం ఒక ప్రధాన కారణమని చెప్పవచ్చు. తమ భూములలోనే జీవిస్తూ, అక్కడే పనిచేస్తూ ఉండడంతో రైతులు కొత్త సాంకేతికపరిజ్ఞానాన్ని వారి వారి వర్గాల మధ్య వెంటనే పంచుకోగలుగుతారు. ఇతర రైతుల పరిస్థితులను అర్థంచేసుకుని, వారికి కొత్త ఆలోచనలను, పద్ధతులను గురించి వారి స్వంత భాషలో విపులంగా వివరించగలరు. వారి తోటివారికేకాక బయటవారికి కూడా దీనిని గురించి వివరించి, నేర్పించడానికి సి.ఎస్.ఏ. ఈ రైతులకు వీలు కలిగించింది. చాలా వరకు ఈ పనులన్నీ కూడా సాధారణ మానవ శ్రమతోనే కూడిన స్థాయిలో వుండేవి కాబట్టి, దగ్గరగా అల్లుకుపోయినట్లు ఉండే సామాజిక వ్యవస్థలు కలిగిఉండడం, అలాగే ఒకరికొకరు సన్నిహితంగా పొలాల్లో పనిచేస్తూ ఉండడంవలన కుటుంబసేద్యరైతు వర్గాలలో ఈ పద్ధతి బాగానే పనిచేయగలదని చెప్పవచ్చు.

ముఖ్యంగా మహిళలు ఈ ప్రక్రియలో ప్రధాన పాత్రను పోషించారు. వందలకొద్దీ గ్రామాలలో వేగవంతమైన మార్పు తీసుకురావడానికి వీరు ఎంతగానో దోహదపడ్డారు. వారి సేద్యంలో బాధ్యత తీసుకుని, వారి సామర్థ్యాలను పెంచుకుని వ్యవసాయంలో వారు అనుభవిస్తున్న దుస్థితి నుండి బయటపడే మార్గాన్ని కనిపెట్టడానికి నడుం బిగించిన అట్టడుగుస్థాయి ఉద్యమంలో మహిళా స్వయం సహాయక బృందాలు అన్నింటికన్నా ముందున్నాయి. సి.ఎస్.ఏ. తోడ్పాటు అందిస్తున్న ఈ కార్యక్రమంలో సేద్యం అన్నది కేవలం ఒక సాంకేతిక పరిజ్ఞాన అంశంగాకాక ఒక జీవనాధార అంశంగా పరిగణింపబడింది. వారికి ఆర్థిక, సామాజిక మరియు ఆరోగ్య ప్రయోజనాలను తీసుకువచ్చిన రసాయనేతర సేద్యం వల్ల కలిగిన లాభాలను మహిళలు స్పష్టంగా అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గురించి ఎందరో మహిళా బృందాలు విని, వారి గ్రామాలలో కూడా ఈ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేయడం ప్రారంభించి, సేద్యానికి రసాయనాలు అవసరం లేదని వారి మగవారిని ఒప్పించారు.

## ఎన్.పి.ఎమ్.ను ప్రవేశపెట్టడం

రైతులలో ఎన్.పి.ఎమ్.కు పెరుగుతున్న డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం మీద చెప్పుకోతగ్గ స్థాయిలో అటువంటి మోడల్స్‌ను మరింతగా పెంచాలని ఒత్తిడి తీసుకువచ్చింది. చివరికి ఇది 'కమ్యూనిటీ మేనేజ్డ్ సస్టైనబుల్ అగ్రికల్చర్' (ప్రజలచే నిర్వహింపబడే సుస్థిర వ్యవసాయం) అనే కార్యక్రమాన్ని స్థాపించడానికి దారితీసింది.

రైతులు క్రిమిసంహారక మందుల వాడకాన్ని వదిలిపెట్టడానికి అంతగా ఆసక్తిని చూపించడం లేదని తరచుగా ప్రభుత్వాలు అంటూవుంటాయి. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో రైతునుండి-రైతుకు విస్తరింపబడిన ఈ ఎన్.పి.ఎమ్. అనుభవం, ఇటువంటి పద్ధతుల విస్తరణ సాధ్యమేనని ఆచరణపూర్వకంగా నిరూపించింది. కుటుంబ సేద్య రైతులు మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు - ప్రభుత్వం సిద్ధంగా వున్నా, లేకపోయినా సరే. చిరకాలం ఉండే లాభాలను గమనించిన తర్వాత రైతులు ఎన్.పి.ఎమ్. విధానాన్ని చేపడతారు. చివరికి అటువంటి విధానాలు, ప్రభుత్వ విస్తరణ కార్యక్రమాలచే బలపరచబడకపోయినప్పటికీ కూడా. అదృష్టవశాత్తూ, ఆంధ్రప్రదేశ్ విషయంలో మాత్రం సి.ఎస్.ఏ.

విధానాన్ని బలపరచడానికి ప్రభుత్వ శాఖలు అంగీకరిస్తున్నాయి.

ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం, సి.ఎస్.ఏ. భాగస్వామి ఎన్.జి.ఓ.లతో ప్రయోగాత్మకంగా నిర్వహించడంతో మొదలైన తర్వాత రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ దీనిని మరింతగా విస్తృతం చేసింది. సుస్థిరమైన దారిద్ర్య నిర్మూలనా ప్రయత్నాలను విస్తృతపరిచే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలంటే భాగస్వాములందరూ క్రియాశీలకంగా పాల్గొనడం అవసరమని జయప్రదమైన ఈ భాగస్వామ్య కార్యక్రమం సూచిస్తోంది. ఈ సహకార కార్యక్రమం యొక్క విజయం ఇందులో పాల్గొనే పాత్రధారులందరూ అదేమాదిరి లేక అనుబంధ ఆశయాలను, లక్ష్యాలను పంచుకోవడంపై ఆధారపడి ఉంటుంది. క్రిమిసంహారక మందుల వాడకానికి ప్రత్యామ్నాయ పరిష్కారం అందరికి చూపించాలన్న సి.ఎస్.ఏ. వారి జీవనాధారాన్ని మెరుగుపరచడానికి సేద్యంలో ఖర్చును తగ్గించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన చొరవతో బాగానే జతకూడింది. ఆంధ్రప్రదేశ్‌లో నేర్చుకున్న పాఠాల ఆధారంగా జాతీయ స్థాయి 'మహిళా రైతుల సాధికారికత కార్యక్రమం' దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో అమలుచేయడం జరిగింది.

ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యం కలిగిఉండడంవలన ఈ కార్యక్రమం కేవలం 'విజయవంతమైన ఒక ద్వీపం'గా కాకుండా పెద్దెత్తున విజయవంతమయ్యే అవకాశం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం ఏర్పడడం వలన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విస్తరించడమే కాకుండా, ఈ విధానం రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో ప్రభావం చూపించింది. ప్రభుత్వం కూడా, నవకల్పన మరియు సరికొత్త పరిష్కారాలను రూపొందించి, పరీక్షించి చూసేవారుగా వ్యవహరించే ఎన్.జి.ఓ.ల నైపుణ్యం వలన లబ్దిని పొందింది. సాధారణంగా ప్రభుత్వాలు ఎప్పటినుండో అమలులో ఉన్న పద్ధతులు, విధానాలతో ముడిపడి ఉండి, నూతన విధానాలను పాటించడానికి, తద్వారా ఎదురుకాగల నష్టాలను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండవు. విషయం ఏమిటంటే ఇటువంటి సహకార కార్యక్రమాలలో భాగస్వాముల మధ్య నమ్మకం, విశ్వాసం మరియు పరస్పర అవగాహన, ఒకరి పాత్రను మరొకరు గుర్తించి, గౌరవించడం ఎంతో అవసరం. ఈ విధంగా ఉన్నట్లైతే కలిసి పనిచేయడం వలన తమ అధికారం తగ్గిపోతుంది అనేటువంటి అపోహ కలుగకుండా ఉంటుంది.

## సమర్థవంతంగా వ్యాప్తిచెయ్యడమే సుస్థిరతకు సూత్రం

ఏ వ్యవసాయ పద్ధతి లేదా నవకల్పన యొక్క సుస్థిరత అయినా ఆ పద్ధతి/నవకల్పన పెద్ద ఎత్తున చేపట్టడం వీలౌతుందా లేదా అన్నదాన్ని బట్టి అంచనావేయడం జరుగుతుంది. చీడపీడల మరియు భూమి ఉత్పాదకత నిర్వహణకు జీవావరణ విధానాలు, పద్ధతులు సమర్ధవంతమైనవి మరియు విజయవంతమైనవి అని వేలాదిమంది రైతులు కూడా నివేదించడం జరిగింది. దీనికి తోడు ఆ నమూనా ఆర్థికంగా ఎంత అనువైనదీ, మరియు రైతుల ఆత్మ విశ్వాసాన్ని ఎంతగా పెంచగలదో నిరూపించే సమాచారం కూడా ఉంది. తమ అప్పులను తీర్చడానికి భూములను తాకట్టు పెట్టిన రైతులు ఇప్పుడు తమ భూములపై హక్కులను తిరిగి పొందాలనుకుంటున్నారని కూడా తెలియవస్తోంది. వలసపోవడం అన్నది తగ్గి, సేద్యం ఇప్పుడు ఒక గౌరవప్రదమైన, హుందాగా ఉండే వృత్తిగా తిరిగి గుర్తింపబడుతోంది. చివరిగా, మహిళలకు పెత్తనం ఇచ్చినప్పుడు, వారు అవలంభించే విధానాలు మరింత జీవావరణ-హితంగా, ధర్మబద్ధంగా, సుస్థిరంగా ఎంతో ముందుచూపు కలిగి ఉంటాయన్నది మరొకసారి ఋజువైంది.

జాకీర్‌హుసేన్ ఆంధ్రప్రదేశ్‌లోని, తార్నాకలో వున్న సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (సి.ఎస్.ఏ)లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ◆

**Zakir Hussain,** Programme Manager
(e-mail: zakir@csa-india.org).

**G.V. Ramanjaneyulu**, Executive Director
(e-mail: ramoo@csa-india.org).

**G. Rajasekhar**
(e-mail: rajasekhar@csa-india.org).

**G. Chandra Shekar**, Head, Knowledge Management
(e-mail: sekhar@csa-india.org)

Centre for Sustainable Agriculture (CSA) in
Tarnaka, Andhra Pradesh, INDIA.

ఆంగ్లమూలం :

లీసా ఇండియా, సంపుటి 15, సంచిక 4, డిసెంబర్ 2013.



# దేవ్ పస్లీ-గిరిజన రైతుల సహకార సంస్థ

**రాఘవేంద్ర డూబే, అరవింద్ పటేల్, ఎ.కె.చౌరాసియా మరియు మీనా గోఖలే.**

**ఉమ్మడి కార్యచరణతో చేపట్టే మార్కెటింగ్ చొరవలు సాధారణంగా మధ్యవర్తుల, దళారుల ప్రమేయాన్ని తప్పించి, రైతులకు వచ్చే ఆదాయాన్ని పెంచుతాయి. గుజరాత్‌లోని గిరిజన వర్గాల ఆదాయాన్ని మెరుగుపరచడంతో పాటు వారి సామాజిక జీవనాన్ని కూడా ఎంతో ప్రభావితం చేసిన దేవ్ పస్లీ రైతు సహకార సంస్థ ఇటువంటి ప్రయత్నాలలో ఒకటి.**

భారతదేశంలో వ్యవసాయ రంగంలో చిన్నకారు, సన్నకారు రైతులు 80 శాతం వరకూ ఉండగా, కొన్ని నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాలలో గిరిజన జనాభా ప్రబలంగా ఉంది. ఈ సముదాయాలను అభివృద్ధిలో భాగంగా చేర్చకుండా స్థిరమైన, నిలకడగా ఉండే పురోగతిని సాధించడం వీలుకాదు. ఈ చిన్న, సన్నకారు రైతులు అత్యంత స్వల్ప స్థాయిలో ఉండి జీవితాలను కొనసాగిస్తూ ఉండడం వల్ల అనేక సవాళ్లను ఎదుర్కొంటూ కొన్ని అనిశ్చిత వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉండడంతో వారికి సమాచార వ్యవస్థకు, కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి అందుబాటు ఉండదు. అలాగే ఆర్థికపరమైన సేవల సౌకర్యం అందుబాటు కూడా అతి తక్కువగా ఉంటుంది. ఉత్పాదక పదార్థాల కొనుగోలులోనూ మరియు వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడంలోనూ, మార్కెట్లో ఉండే బయటి ఏజెన్సీల ద్వారా వీరు దోపిడీకి గురవుతున్నారు. సాధారణంగా వీరి అభివృద్ధికి, పెరుగుదల కోసం రూపొందించబడిన మరియు ఉద్దేశింపబడిన అనేక పథకాలు, ఆర్థిక సహకారాలు (సబ్సిడీలు) వీరికి అందుబాటులో లేకపోవడం, తక్కువ అందుబాటులో ఉండడం, లేక అసలు లేకపోవడం వంటి కారణాల వలన ఈ గిరిజన వర్గాల

వారు మరింతగా నష్టపోతున్నారు.

నిరుపేద వర్గాలకు సుస్థిరమైన అభివృద్ధిని సాధించిపెట్టడంపై దృష్టి పెట్టే ఎన్.జి.ఓ.ల భాగస్వామ్యంతో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రాజెక్టులను రూపొందించి, నిర్వహిస్తున్నాయి. అటువంటి ప్రాజెక్టులలో ప్రజాధారిత సంస్థల (సి.బి.ఓ. - కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్) నిర్మాణం మరియు వాటిని బలోపేతం చేయడం అన్నది ఒక అంతర్గత భాగమై ఉంది. ప్రాజెక్టుల యొక్క ప్రణాళికాబద్ధమైన ప్రయత్నాలను క్రియాశీలకమైన సి.బి.ఓ.లు మరియు వాటి సభ్యులు, అందునా గిరిజన సమూహాలకు చెందిన ప్రజలు కొనసాగించడానికి దేవ్‌పస్లి మరియు ఆ ప్రాంతంలోని స్వయం సహాయక బృందాలను అరుదైన ఉదాహరణలుగా చెప్పవచ్చు.

## మూలస్థానాల నిర్మాణం

భారతదేశంలోని 6 రాష్ట్రాలలో దారిద్ర్యరేఖకు దిగువన ఉండే 33000 కుటుంబాలను ఉద్ధరించే ఉద్దేశ్యంతో బి.ఏ.ఐ.ఎఫ్. డెవలప్‌మెంట్ రీసెర్చ్ ఫౌండేషన్ అనే సంస్థ 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ (సుస్థిరాభివృద్ధికోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం)' అనే ఒక ప్రాజెక్టును చేపట్టింది. యూరోపియన్ యూనియన్ సహాయాన్ని పొందిన ఈ ప్రాజెక్టు 1996 నుండి 2004 వరకు అమలు చేయబడింది.

ఈ ఆరురాష్ట్రాలలో ఒకటైన గుజరాత్ రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు రెండు ప్రదేశాలలో మొదలైంది. అవి: సూరత్ జిల్లాలోని దేవ్ గఢ్ మరియు బారుచ్ జిల్లాలోని చస్వడ్. దేవగడ్ క్లస్టర్‌లో మిట్టపల్లాలతో, ఎగుడుదిగుడుగా ఉన్న భూమితో ఉన్న 13 గ్రామాలలో 33% భూమి మాత్రమే నీటిపారుదల కింద ఉంది. ఈ ప్రాంతంలో, సంవత్సరమంతా వారికి సరిపడా ఆహారాన్ని వారే పండించుకోగలిగినది కేవలం 10% కుటుంబాలు మాత్రమే. ఈ ప్రాంతంలో మొత్తం జనాభా అంతా కూడా గిరిజన తెగలకు చెందిన చౌదరి, వాసవ, గమిల్ మరియు కొత్వాలియా వర్గాలకు చెందినవారే.

సముదాయాల అభివృద్ధి విధానంలో భూమిపై ఆధారపడి చేబట్టే కార్యక్రమాలతో రాబడిని సృష్టిస్తూ ఉత్పాదకతను కూడా పెంచడం, పశుగుణాభివృద్ధి కార్యక్రమం అలాగే గ్రామీణ వ్యవసాయేతర రంగం వంటి ఉప అంశాలను ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. వీటికి అనుబంధంగా ప్రజా ఆరోగ్యం, మహిళా సాధికారత, మరియు ప్రజా సంస్థల ద్వారా అభివృద్ధి ప్రక్రియల సుస్థిరతాకై పాటుపడే 'మానవ వికాస్ సంఘం' ఏర్పాటు వంటి చర్యలు కూడా నిర్వహింపబడ్డాయి. స్థిరంగా మనుగడ సాగించడానికి ప్రజా సంస్థలను పెంచి, పోషించడం మరియు క్రమేసీ అభివృద్ధి ప్రయత్నాలు వారి ద్వారా చేబట్టబడడం అన్నది ఒక కీలకమైన వ్యూహం.

ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి రమారమి 34,660 కుటుంబాలు దారిద్ర్య రేఖను అధిగమించి, ఆహార భద్రతను కలిగివుండడంతో పాటూ పనికిరాని 23,207 హెక్టార్ల భూమిలో తిరిగి పచ్చదనాన్ని నింపడం జరిగింది. వివిధ స్థాయిలలో 1383 ప్రజా సంస్థలు మహిళల ప్రాతినిధ్యంతోనూ, పంచాయత్‌రాజ్ సంస్థల క్రియాశీలకమైన ప్రమేయంతోనూ స్థాపించబడ్డాయి.

## దేవ్ పస్లి: దేవ్ గఢ్ విభాగ్ పరివార్ ఉద్ధాన్ సహకారి మండలి

ప్రాజెక్ట్ కాలంలో సాధించిన అభివృద్ధిని నిలకడగా కొనసాగించడం కోసం ఒక సహకార సంస్థగా దేవ్‌పస్లిమండ్లిను స్థాపించడం జరిగింది. గుజరాత్ స్టేట్ కోఆపరేటివ్స్ చట్టం క్రింద దీనిని 21 ఏప్రిల్ 2005న నమోదు చేయడం జరిగింది. ఉత్పత్తుల తయారీ, సేకరణ, బదలాయించడం మరియు సభ్యులచే చేయబడిన ఉత్పత్తులను సమర్ధవంతంగానూ, లాభసాటిగానూ మార్కెటింగ్ చేయడం ద్వారా ఆర్థిక మరియు సామాజిక స్థితిలో అభివృద్ధిని సాధించే ఉద్దేశ్యంతో ఇది నెలకొల్పబడింది.

టి.టి.ఎస్.డి.ప్రాజెక్ట్ యొక్క పురుష మరియు మహిళా లబ్ధిదారులందరూ (5800) ఈ సహకార సంస్థలో సభ్య వాటాదారులుగా చేరారు. ఈ 5800 మంది కూడా 13 గ్రామాలకు చెందిన గిరిజన వర్గానికి చెందిన వారు. ప్రతి గ్రామ స్థాయిలోనూ ఒక గ్రామ వికాస సమితి (జి.వి.ఎస్.) వుంటుంది. ఈ 13 గ్రామాలు ప్రతి గ్రామం నుండి ఒక ప్రతినిధిని ఎన్నుకున్నాయి. (పెద్ద సైజులో వుండే గ్రామాలనుండి ఇద్దరేసి చొప్పున), ఈ సహకార సంస్థ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సంఖ్య 15కు చేరింది. ఈ సభ్యులను జి.వి.ఎస్.ల ద్వారా నియమించడం జరుగుతుంది. సాధారణంగా ఈ ఎంపిక ఏకాభిప్రాయంతోనే జరుగుతుంది. ఏ సభ్యుడైనా అంత క్రియాశీలకంగా పాల్గొనకపోయినా లేక బోర్డ్‌లో డైరెక్టర్‌గా కొనసాగడం ఇష్టంలేకపోయినా, జి.వి.ఎస్. అటువంటి సభ్యునికి బదులుగా, అతని స్థానంలో గ్రామాలనుండి ఏకాభిప్రాయంతో మరొక ప్రతినిధిని ఎంచుకుంటుంది.

దేవగడ్-మండ్వి ప్రధాన రహదారిపై జునావాన్‌లో చుట్టుపక్కల అన్ని గ్రామాలకు సులువుగా అందుబాటులో ఉండే వ్యవసాయ సేవా కేంద్రం (ఏ.ఎస్.సి) చుట్టూ ఈ మండలి తన కార్యకలాపాలన్నింటిని అల్లుకుని ఉంది. సమయానికి అందేలా ఉండి, గ్రామానికి దగ్గరలో నాణ్యతతో కూడిన అన్ని ఉత్పాదక పదార్థాలు, ఎరువులు మరియు జీవ సంబంధిత క్రిమిసంహారకాలు (బయో-పెస్టిసైడ్స్) నమ్మకంగా సరఫరా కావడం అన్నవి ఏ రైతుకన్నా ఉండే ప్రధాన అవసరాలు. ఎ.ఎస్.సి. ద్వారా ఈ బ్యాక్వర్డ్ లింకేజీలు (అంటే ఉత్పాదనకు అవసరమయ్యే ఇటువంటి ప్రధానావసరాలతో అనుసంధానం చెయ్యడం) అందచేసే కార్యకలాపాలపై ఈ మండలి దృష్టిపెట్టింది.

మీనా బెన్ చునిలాల్ దేవ్‌రా ఇద్దరు పిల్లలుగల, 26 ఏళ్లవయస్సున్న యువతి. గిరిజన సాంప్రదాయాల ప్రకారం తన తండ్రి వద్దనుండి వారసత్వ సంపదగా 60 గుంటల భూమి ఆమెకు సంక్రమించింది. తన భర్తతో కలిసి ఆమె ఆ భూమిలో సేద్యం చేస్తూ కేవలం ఒకే పంటను తక్కువ దిగుబడితో పండిస్తోంది. నీటి పారుదల ఏ మాత్రం అందుబాటులో లేని, రాయిలా గట్టిగా ఉండే భూమి ఇది. సంవత్సరంలో మిగిలిన కాలంలో వేరే పని ఏమీలేదు. వారు చాలా తక్కువ ఆహారంతో జీవనం సాగించేవారు, చాలా సందర్భాలలో కేవలం దుంప గడ్డలు తిని జీవిస్తూ ఉండేవారు. వారి ప్రధాన భోజనం భడ్కు (నీటితో ఉడకబెట్టిన బియ్యపు జావ).

బి.ఏ.ఐ.ఎఫ్. ప్రాజెక్టుతో మీనా, చునిలాల్ అనేక శిక్షణా కార్యక్రమాలకు హాజరై, మెరుగైన వ్యవసాయ పద్ధతులు, కూరగాయలను పండించడం, వర్మికంపోస్ట్ (వానపాములతో తయారుచేసే సేంద్రీయ ఎరువు)ను తయారుచేయడం మొదలైన వాటి గురించి నేర్చుకున్నారు. మీనా తన గ్రామంలో నవదుర్గా బచత్ గత్ అనే స్వయం సహాయక బృందంలో సభ్యురాలుగా చేరింది. ఆమె క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతూ, స్వయం సహాయక బృందం నుండి రూ.10,000లు ఋణంగా తీసుకుని పొలంలో కొత్త ఇంటినొకదానిని నిర్మించి, మొత్తం సొమ్మునంతటిని తిరిగి చెల్లించి వేసింది. దేవ్‌పస్లీ సహకార సంస్థలో ఆమె, ఆమె భర్త సభ్యులు. దేవ్‌పస్లి సహకార సంస్థనుండి వారు ధృవీకరించబడిన విత్తనాలను, ఎరువులను మరియు క్రిమిసంహారక మందులను కొని, ఉత్పాదక పదార్థాలను కొనడంలో దాదాపు రూ.2,000 ఆదా చేశారు. ఈ సహకార సంస్థ ద్వారా కొనడం వలన నాణ్యమైన ఉత్పాదక పదార్థాలను సరైన సమయంలో కొనగలుగుతున్నందుకు ఆమెకు ఆనందంగా ఉంది.

వాళ్ళు నేర్చుకున్నదంతా అనుసరిస్తూ ఈరోజు వారు ఏడాదికి మూడు పంటలనందుకుంటున్నారు. అత్యవసర సమయాలలో నీటిపారుదలను సామూహిక బావి కలుగజేస్తోంది. ఆమె వారికున్న పెరటితోటలో తమ కుటుంబం వాడుకోవడానికి ఆకుకూరలను, కూరగాయలను పండిస్తోంది. ఈరోజు వారు తీసుకునే ఆహారం అన్నం, పప్పు, రొట్టెలు మరియు కూరగాయలు - ఒక సంపూర్ణమైన ఆహారం. వారి ధాన్యం దిగుబడి 10 రెట్లు పెరిగింది. అలాగే కూరగాయలు మరియు పాల ఉత్పత్తి కూడా అధిక స్థాయిలోనే ఉంది. అంతకుముందు సంవత్సరం పొలంలోని పంటను అమ్మి మీనా కుటుంబం సుమారు రూ.50,000 ఆర్జించింది. వారి ఇంట్లో మరో సంవత్సరానికి సరిపోయేంత మేరకు ధాన్యాన్ని నిలువజేసుకున్నారు. పెరిగిన ఆదాయం మరియు ఆహార భద్రత వారిని ఒక సురక్షితమైన, సంతోషకరమైన కుటుంబంగా చేశాయి.




తొలిదశలో, మండలి విత్తనాలు మరియు ఎరువులకు సంబంధించిన అన్ని లైసెన్సులను తీసుకుని, ప్రయివేట్ మరియు ప్రభుత్వంచే ధృవీకరణ పొందిన విత్తనాల మరియు ఎరువుల తయారీదారులతో పరిచయాలను పెంచుకుంది. విత్తనాలను జల్లే సీజను ప్రారంభానికి ముందు ప్రతి గ్రామానికి ప్రాతినిధ్యం వహిస్తూ వుండే డైరెక్టర్ల బోర్డ్ గ్రామంలోని స్వయం సహాయక బృందం సహకారంతో గ్రామస్థాయిలో ఏరకమైనవి మరియు ఎంతమొత్తంలో విత్తనాలు, ఎరువులు అవసరమవుతాయో వివరిస్తూ జాబితాను తయారుచేస్తుంది. దీని ప్రకారం పేరొందిన తయారీదారులకు ఆర్డర్ ఇచ్చి సామాగ్రిని సేకరించడం జరుగుతుంది. ఆ విధంగా సేకరణ జరిగిన వెంటనే స్వయం సహాయక బృందాల ద్వారా ఆ విషయం గ్రామస్తులందరికి తెలియజేయబడడంతో, వారు వాటిని కొనడానికి మండలికి తరలివస్తారు. స్వయం సహాయక బృందాలచే తయారుచేయబడిన ఉత్పత్తులను కూడా ఈ ఏ.ఎస్.సి. అమ్ముతూ వాటికి కూడా ఒక విక్రయ కేంద్రంగా వుంటూ, రెండు విధాలుగానూ పనిచేస్తూ వుంటుంది. ఈ స్వయం సహాయక బృందాలు సీజనును బట్టి అనువైన కార్యక్రమాలతో అంటే ఈ ఏ.ఎస్.ఓ.ల ద్వారా విక్రయించబడే ఎండు మిరపకాయల కారం, పసుపు పొడి, అప్పడాలు మొదలైన వాటిని అమ్మడం చేస్తూ ఉంటాయి.

ఈ కార్యక్రమాలు విజయవంతమవడానికి దారితీసిన కీలకమైన అంశాలు స్వయం సహాయక బృందాలు మరియు డిమాండ్‌ను సరిగా మదింపుచేసే డైరెక్టర్ల బోర్డ్ మధ్య చక్కగా ఉన్న అవగాహన మరియు సమన్వయం. కేవలం ధృవీకరించబడిన మరియు నాణ్యత కలిగిన సామగ్రినే మండలి సేకరించి అమ్ముతూ ఉంటుంది. అందువలన దాదాపు తెచ్చిన సరుకంతా అమ్ముడుపోతుంది. దీని ఫలితంగా సరఫరాదారులు మరియు తయారీదారులు కావలసిన ఉత్పాదన పదార్థాలను (ఇన్పుట్ మెటీరియల్స్) అరువుకు ఇస్తూఉండడంతో, మూలధనం అవసరం తక్కువగా ఉంటుంది.

## ఆర్థిక స్థిరత్వం

మండలికి ఇది ఒక రెండువిధాలైన సవాలు వంటిది. ముందుగా, ఒక వ్యవస్థగా అది తనంతట తాను నిలదొక్కుకుని వుండడం, అలాగే సభ్యుల అభివృద్ధిని కూడా నిలకడగా కొనసాగిస్తూ ఉండడం. ఈ రెండు అంశాలలోనూ కూడా మండలి గత ఏడు సంవత్సరాలుగా చెప్పుకోతగ్గ స్థాయిలో అభివృద్ధిని సాధించింది. ఈనాడు సొంత నిధులను సమకూర్చుకుని పెనుసవాళ్ళ వంటి వ్యవహారాలను చేపట్టడానికి ఒక స్థిరమైన వేదికను ఏర్పాటుచేసింది.

మొదటి మూడేళ్ళలో మండలి తన సమయాన్ని ఈ విన్యాసాలకు సంబంధించిన నియమ, నిబంధనలను నేర్చుకోవడానికి వెచ్చించింది. నాలుగో సంవత్సరం బ్రహ్మాండమైన పురోగతితో వ్యాపారంలో పైకెగసి చెప్పుకోతగ్గరీతిలో పెరగడం జరిగింది. మొదటి సంవత్సరం రూ.7 లక్షలతో ఉన్న మొత్తం అమ్మకాలు నిలకడగాపెరిగి ఆరో సంవత్సరం నాటికి రూ.91 లక్షలకు చేరుకున్నాయి. మొత్తంమీద అమ్మకాలు పెరిగినప్పటికీ, లాభాలు అలాగే నిలకడగా ఉంచబడ్డాయి. లాభాలను సంపాదించడం కంటే సభ్యులకు మరిన్ని సౌకర్యాలు చేకూరేటట్లు చేయడం జరిగింది. మొదటి ఏడు సంవత్సరాలలోనూ మండలి లాభాలను సభ్యులెవరికి పంచలేదు, కానీ వాటిని వివిధ నిధులలో పెట్టుబడి పెట్టింది. ఇది మండలికి ఆర్థిక స్థిరత్వాన్నిచ్చి, ఏ అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండేటట్లు చేసింది. ఎనిమిదవ సంవత్సరంలో మండలి తన సభ్యులకు లాభాలను పంచాలని ప్రణాళిక వేసుకుంటోంది. ఇది మండలికి, అలాగే దాని సభ్య వాటాదారులకు కూడా గణనీయమైన మార్పును తీసుకువచ్చిన సందర్భం.

## లంకెలను ఏర్పరచడం

వివిధ ప్రభుత్వ శాఖలు, ముఖ్యంగా వ్యవసాయ శాఖ గిరిజన రైతులకు వివిధ పథకాలను అందిస్తోంది. ఈ పథకాలన్నీ కూడా మండలి ద్వారానే అందించబడుతున్నాయి. కార్యనిర్వహణా ఖర్చుల నిమిత్తం మండలి ఇందులో 5 శాతం కమీషన్‌ను అందుకుంటోంది. ప్రస్తుతం ఈ సహకారం వేరుసెనగ, సోయాగింజలు, గోధుమ మరియు వరి పంటలకు అందుతోంది.

అదే రీతిలో మండలికి ఉత్పత్తిపదార్థాలు అరువు పద్ధతిపై సరఫరాను చేయడమే కాకుండా అందజేయబడిన ఉత్పత్తి పదార్థాలు ఎలా ఉపయోగించుకోవాలో చెప్పడానికి విస్తరణ మరియు శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించే విత్తనాల మరియు ఎరువుల కంపెనీలతో మండలి సంబంధాలను ఏర్పరచుకుంది. ఈ ప్రాంతంలో అనేక సంస్థలకూ మరియు దాని సభ్యులకు మధ్య మండలి ఒక కీలకమైన లంకెగా మారింది.

## వినూత్నమైన కార్యక్రమాలు

మండలి వివిధ సీజనులకు అనువుగా ఉండే మరియు చిరకాలం కొనసాగుతూ వుండే వ్యాపార కార్యకలాపాలతో కూడా ప్రయోగాలు చేసింది. అనేక స్వయం సహాయక బృందాలు అధిక పరిమాణంలో వర్మికంపోస్టును తయారుచేయడంలో నైపుణ్యాన్ని సంపాదించాయి. ప్రథమ దశలో మండలి ఈ సేంద్రీయ ఎరువు అమ్మకంలో ఒక వేదికను కలుగచేసింది. ప్రస్తుతం ఇది పూర్తిగా స్వయం సహాయక బృందాలకు బదలాయించబడడంతో వారు నేరుగా వినియోగదారులకే అమ్ముతున్నారు.

ఉమ్మడి మార్కెటింగ్ రైతులకు ఒక ముఖ్యావసరం. మూడవ, ఐదవ మరియు ఆరవ సంవత్సరంలో మండలి సోయాగింజలు, మినుములు, వేరుశనగ మరియు కూరగాయల అమ్మకాలను సూరత్ మార్కెట్లలో చేపట్టింది. ఆరవ సంవత్సరంలో సూరత్ పట్టణంలో ఆ సీజనులో ఒక కూరగాయల స్టాల్‌ను కూడా పెట్టగలిగింది. అయితే, స్వంతంగా రవాణా సౌకర్యం లేకపోవడంతోనూ అలాగే రవాణా కోసం చేయవలసిన ఖర్చు కూడా చాలా అధికంగా ఉండడం వల్ల ఈ కార్యకలాపాన్ని కొనసాగించడం మండలికి సాధ్యం కాలేదు. ఏడవ సంవత్సరంలో కూరగాయలను కొనుగోలు చెయ్యడానికి వ్యాపారస్థులే మండలి వద్దకు వచ్చారు. ప్రస్తుతం సభ్య రైతులు గ్రామ మార్కెట్లో చేరి వారి కూరగాయలను, ఇతర ఉత్పత్తులను నేరుగా వ్యాపారస్తులకు అమ్ముతున్నారు. ఈ అనుభవాలన్నీ మండలిని ప్రోత్సహించేవిగా, మండలిని స్థిరంగా, నిలకడగా మనగలిగే స్థాయికి చేర్చడంతో రాబోయే సంవత్సరాలలో ఈ మండలి పెద్ద ఎత్తున ఉమ్మడి మార్కెట్లోకి ప్రవేశించాలని ప్రతిపాదిస్తోంది. మండలికి, అలాగే దాని సభ్యులకు ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

> సహకార సంస్థనొకదానిని నెలకొల్పిన ప్రభావం గిరిజన యువతులలో అతి స్పష్టంగా కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో మహిళలు డబ్బు నిర్వహణలో, సహకార సంస్థ యొక్క కార్యకలాపాలను ప్రోత్సహించడం మరియు వాటిలో పాల్గొనడంతోబాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో కూడా సామర్థ్యాన్ని గడించారు.

### ప్రభావాలు

వ్యవసాయ ఉత్పాదనలో దిగుబడిని పెంచి ఈ ప్రాంతంలో ఆహార భద్రత కల్పించడం అన్నది ఈ ప్రక్రియ వలన కలిగిన మరొక చెప్పుకోదగిన ప్రభావం. ఈ ప్రాజెక్ట్ ప్రారంభించేముందు ఈ వర్గం ప్రజలు దుంపలపై ఆధారపడి జీవనం సాగిస్తూ ఉండేవారు. ఈరోజు, ప్రతీ కుటుంబం కూడా ఒక ఏడాది పాటు సరిపోయే ధాన్యం నిలువలను కలిగివున్నారు. ఝుంకావులో ఉన్న

కూరగాయల మార్కెట్ ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో ఉండే వారికి కూరగాయల లభ్యత పెరిగింది. ఇది కేవలం ఆహార భద్రతను కలిగించడమే కాకుండా గ్రామస్తులు రోజూ తీసుకునే ఆహారంలో పోషకపదార్థాలు అదనంగా లభించే అవకాశం కల్పించింది. ఈ ప్రాజెక్టు ప్రాంతానికి అవతల ఉన్న గ్రామాల వారికి కూడా.

ఈ ప్రాంతపు ఆర్థిక పురోగతి ప్రతి ఒక గ్రామంలో 3-4 ట్రాక్టర్లు ఉండడంలోనే కనిపిస్తోంది. సభ్య వాటాదారుల స్థాయిలో సగటున ప్రతి సభ్యుడు కూడా ప్రతీ ఒక్క సీజనుకు కనీసం రూ.5000 నుండి 6000 వరకూ లబ్ధిని పొందుతున్నాడు. ఈ మొత్తం చాలా తక్కువగా కనిపించినా, ఒక చిన్న రైతుకు ఇది చాలా కీలకమైన, చెప్పుకోతగ్గ ఆదాయమే. అయితే, ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ప్రయోజనాన్ని 4500 సభ్యులకు మించి అందుకుంటున్నారు. అలాగే చాలా సందర్భాలలో ఈ లబ్ధి సంవత్సరానికి రెండు సీజన్లకు మించి కూడా ఉంటోంది. పెరిగిన ఆదాయం మరియు ఆదా చేయడం వంటి అలవాట్లు మొబైల్ బ్యాంక్ నొకదానిని ప్రవేశపెట్టేంతవరకూ దారితీసాయి. ఇది ఈ ప్రాంతంలో మొట్టమొదట సారిగా ప్రవేశపెట్టబడిన ఒక వినూత్నమైన ప్రాజెక్టు.

ఆర్థిక లబ్ధితో పాటుగా మొత్తం ఈ గిరిజన వర్గాలపై పడ్డ సామాజిక ప్రభావం చాలా గణనీయమైన విషయంగా చెప్పవచ్చు. ఇంతకు ముందెన్నడూ ఒక ఐక్య సంఘటిత బృందంగా పనిచేసే అలవాటులేని ఈ గిరిజన వర్గం ఇప్పుడు అనేక సంస్థలతో కలిసి ఒక ఐక్య వ్యవస్థగా క్రియాశీలకమైన పాత్రను పోషిస్తోంది. దీని ప్రభావం గిరిజన యువతులలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ప్రతి గ్రామ స్థాయిలోనూ, డబ్బు నిర్వహణలోనూ, స్వయం సహాయక బృందాల మరియు సహకార సంస్థల కార్యక్రమాలను ప్రోత్సహించడంలోనూ మహిళలు తమ సమర్థతను చూపిస్తూ ఆదాయాన్ని పెంపొందించుకునే కార్యకలాపాలలోనూ, అలాగే గ్రామాభివృద్ధి పనులలోనూ పాలుపంచుకుంటున్నారు.

## ముందుచూపు

అభివృద్ధి ప్రక్రియను ప్రాజెక్టు కాలం దాటి కొనసాగించడం లోనూ, అలాగే అభివృద్ధి ప్రక్రియలో గిరిజన వర్గాలను సామాజిక జన స్రవంతిలోకి తీసుకురావడంలోనూ మరియు కేవలం ప్రాజెక్టు నుండి లబ్ధిని పొందేవారుగానే కాకుండా అభివృద్ధి ప్రక్రియలో వారిని ఒక భాగస్వామిగా పరిణతిని చెందే విధంగా రూపొందించడంలోనూ మండలి ఒక కీలకమైన పాత్రను పోషించింది. అయితే, ఒక సహకార సంస్థగా దేవ్ పల్లీ ఇంకా మరికొంత దీర్ఘప్రయాణం చేయవలసి ఉంది. ఉమ్మడి మార్కెటింగ్, కొత్త క్లయింట్లకు సేవలను అందించడం ద్వారా మరియు బహుముఖ ఉత్పాదకతను (డైవర్సిఫికేషన్) చేపట్టడం ద్వారా వ్యాపార ప్రగతిని మరింతగా సాధించాలని మండలి ఆశిస్తోంది. రాబోయే సంవత్సరంలో ఈ కొత్త సవాలును ఎదుర్కోవడానికి ఈ మండలి సిద్ధంగా ఉంది. ◆

**Raghvendra Dubey, Arvind Patel and A K Chourasia**
(BAIF-GRISERV Office 3rd Floor Indra Complex Manjalpur, Vadodara, Gujarat 39004)
E-mail: raghvendra124@gmail.com

**Meena Gokhale**
BAIF Development Research Foundation, BAIF Bhavan, National Highway no.4, The impact of forming a cooperative is most Warje, Pune-411 058

ఆంగ్లమూలం :

లీసా ఇండియా, సంపుటి 15, సంచిక 2, జూన్ 2013.




శ్రీవరి సాగు ప్రదర్శన పొలంలో సంతోషంగా ఉన్న రైతు

# పొద్దుపొడుపు - దారి చూపిన శ్రీవరి సాగు

**అమితేష్ చంద్ర**

**సాగు పద్ధతిననుసరించి అధిక దిగుబడి పొందుతున్నారు. ఆహారభద్రత లాంటి అభివృద్ధి అంశాలను వుద్దేశించి వ్యాపార సంస్థలు కూడా అర్ధవంతమైన పాత్ర పోషించగలవని సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పోన్సిబిలిటీ) పాత్ర ద్వారా నిరూపితమౌతోంది.**

వరి పశ్చిమబెంగాల్ ప్రజలకు ముఖ్యాహారం. వ్యవసాయ భూముల్లో పండే పంటల్లో రెండుకాలాల్లో 70% వరి పంటలే - ఖరీఫ్ మరియు బోరో. ఖరీఫ్ కాలంలో ఒక హెక్టారు భూమికి 2.25 నుండి 3.6 టన్నులు, బోరో కాలంలో హెక్టారుకు 3.75 నుండి 5.25 టన్నుల తక్కువగా సగటు దిగుబడి వుండేది. తక్కువ ఫలసాయంతోపాటు, వుత్పాదకవ్యయం ఎక్కువగా ఉండడం, చిన్నకమతాలు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో లేకపోవడం, మార్కెట్టు సౌకర్యం సక్రమంగా లేకపోవడం అన్నవి వరిసాగు రైతులకు చెల్లుబాటు కాకపోవడానికి గల కారణాలలో కొన్ని. రాబడి తక్కువగా వున్నా, ఒక్కోసారి నష్టాలు చవిచూసినా, జీవనోపాధి కారణంగా రైతులు వరి పండిస్తూనే వున్నారు. ఇలాంటి రైతులను ఆదుకోడానికి, వారికి అధిక దిగుబడులు వచ్చే మంచి రాబడికోసం, అంబుజా సిమెంట్ ఫౌండేషన్ (ఏ.సి.ఎఫ్.)

లోని సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) విభాగం వారు ఈ ప్రాంతం రైతులతో కలిసి శ్రీ వరి సాగు వృద్ధికి నడుం బిగించారు. దీని ముఖ్యోద్దేశం, నిర్వహించగల పద్ధతుల్లో పర్యావరణానికి అనుకూలమైన వాతావరణంలో రైతులకు ఆహార భద్రతను, లాభదాయకతను పెంచడం. ఏ.సి.ఎఫ్. 1993 నుండి, 12 రాష్ట్రాలలోని 750 గ్రామాల్లో, 1.5 మిలియన్ ప్రజలకు చేరువై ప్రజలే కేంద్రంగా, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వర్తిస్తోంది.

## ముందడుగు

2008 జూన్ మాసంలో, హౌరా జిల్లాలోని సంక్రైల్ బ్లాక్‌లో 10మంది రైతులను ఎంపికచేసి, 3.3 ఎకరాల భూమిలో ఏ.సి.ఎఫ్. పైలట్ ప్రాజెక్ట్‌గా శ్రీ వరి సాగుని మొదలుపెట్టింది. శ్రీ వరి సాగు ప్రోత్సహించడానికి పంట ప్రదర్శనలు ముఖ్య సాధనాలలో ఒకటి. ప్రదర్శనలు రైతుల పొలాల్లోనే ఏ.సి.ఎఫ్. నుండి సాంకేతిక, ఉత్పాదక సహాయంతో నిర్వర్తించేవారు. రైతులను కనీసం ఎకరాకు మూడోవంతు భాగంలో శ్రీ వరి సాగు పద్ధతి స్వీకరించి, సంప్రదాయపద్ధతుల్లో పండించిన పంట దిగుబడితో పోల్చి చూడమని ప్రోత్సహించేవారు. కీలక సమయాల్లో శ్రీ వరి సాగు క్షేత్ర పరిశీలన ఏర్పాటు చేసేవారు. గ్రామంలోని రైతులు తాము నేర్చుకున్న పద్ధతులను పొరుగు గ్రామాల్లోని రైతులతో కలిసి పంచుకునేవారు. రైతుల సమక్షంలో రెండు పంటల సగటు దిగుబడిని పోల్చేవారు. ఈ ప్రక్రియ రైతుల్లో భరోసా కలిగించడానికి బాగా ఉపయోగపడింది. గత 9 కాలాల్లో సుమారు 1755 మంది రైతులకు చెందిన 1628 ఎకరాల్లో శ్రీ వరి సాగు పద్ధతిని ఎన్నుకొన్నారు. ప్రదర్శనలతోపాటు, సామర్థ్యం పెంపొందించే కార్యక్రమాలు, శ్రీ వర్క్ షాపులు, శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర పర్యాటనలు, అవగాహన పర్యటనలు మొదలైనవి సుమారు 9548 మంది రైతులకు, గ్రామసేవకులకు, రైతు కూలీలకు చేరువయ్యాయి. ఈ కార్యక్రమాలన్నింటి మూలంగా చాలామంది రైతులు వారి పొలాలలో శ్రీ వరి సాగు పద్ధతులు అవలంబించారు. శ్రీ వరి సాగు పద్ధతులు అవలంబించని రైతుల్లో 90% మంది విత్తనాల ఎంపిక, విత్తనశుద్ధి, వరుసక్రమంలో నాటడం, మధ్య దూరం ఎక్కువగా వుండేట్లు చూడడం వంటి అనేక విధానాలను ఎన్నుకొని సాగుచేస్తున్నారు. ప్రస్తుతం శ్రీ వరి సాగు హౌరా జిల్లాలో, 38 గ్రామాల్లోని 7 బ్లాకులలో విస్తరించి వుంది. హౌరా జిల్లాతోపాటు, ఏ.సి.ఎఫ్. నాబార్డ్ సహాయంతో ముర్షదాబాద్ జిల్లాలోని 1578 రైతులకు చెందిన 534 ఎకరాల భూమిలో శ్రీ వరి సాగును ప్రోత్సహిస్తోంది.

> 43% దిగుబడి వృద్ధితో,
> అర్థ హెక్టారు కన్నా తక్కువగల వ్యవసాయ
> కుటుంబాలకు ఇప్పుడు ఇంకో 7 నెలల ఆహారం
> అందుబాటులో వుంది.

చుట్టుపక్కల గ్రామాల్లో శ్రీ వరి సాగు సంరక్షణ విస్తరణలో కీలకమైన వ్యూహం పారాప్రొఫెషనల్స్ (అసమగ్ర నిపుణులు) యొక్క అభివృద్ధి. పారాప్రొఫెషనల్స్‌గా శిక్షణ తీసుకున్న రైతులు గ్రామస్థాయిలో శిక్షణాతరగతులు నిర్వహిస్తారు.

## అనుకూల పరిణామాలు

రైతులకు ఆహారభద్రత విషయంలో పురోభివృద్ధి కనిపిస్తోంది. 43% అధిక వృద్ధిరేటుతో (హెక్టారుకు 42.5 నుండి 60.9 క్వింటాళ్ళు), 0.45 హెక్టార్ల భూములున్న రైతుకుటుంబాలు మునపటి 15 నెలలక్రితం ఆహార లభ్యతతో పోలిస్తే, ఇప్పుడు 22 నెలలకు సరిపడా ఆహారం కలిగివున్నారు. పైగా పంట దిగుబడిలో పెరుగుదల, సేద్యం ఖర్చులు తగ్గడం మూలాన రైతులు ఇంచుమించు 123% అధిక నికరాదాయం పొందుతున్నారు.

ముఖ్యంగా, రైతులు అర్ధంలేని రసాయనాల వాడకం ఆపేశారు. దరిదాపుగా గ్రామాల్లో అందరూ విత్తనాల ఎంపిక, విత్తనశుద్ధి, వరుసక్రమంలో నాటడం, మధ్యదూరం ఎక్కువగా వుండేట్లు చూడడం వంటి విధానాలను ఎన్నుకొని సాగు చేస్తున్నారు. రైతులు, వారి పరిసరాల్లో లభ్యమయ్యే పంట వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువుల, జీవ సంబంధమైన కీటకనాశిని తయారీ విధానాలు నేర్చుకొన్నారు. జీవసంబంధమైన వుత్పత్తుల వాడకం వల్ల ఖరీదైన మరియు హానికరమైన రసాయనికావసరాలు మరింత తగ్గించగలిగారు. వేసవికాలంలో నీటి వుపయోగం కూడా తగ్గింది.

మునుపటికన్నా ఇప్పుడు రైతు సంఘాలు మరింత సంఘటితంగా వున్నాయి. 9 రైతుసంఘాలు ఏర్పడ్డాయి. అందులో ఇప్పటికే 151 మంది రైతులు ఈ సంఘాల్లో చేరారు. ఈ రైతు సంఘాలు గ్రామస్థాయికి సరిపడా అవసరమైన సాంకేతిక సూచనలు ఇవ్వగల సామర్థ్యం కలిగివున్నాయి. హౌరా జిల్లాలోని ప్రతి శ్రీ (సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్) గ్రామం ఇతర సంస్థలకు ఒక శిక్షణా ప్రదేశంగా రూపాంతరం చెందింది. ఇతర సంస్థలు ఈ గ్రామాల్లో అవగాహనా పర్యటనల ద్వారా మరికొంతమందికి కొత్త యాజమాన్య పద్ధతులపై ప్రేరణ కల్పించడమేగాక, కొత్త ఆదాయ మార్గాల అవకాశాలు తెలుసుకోగలగడం వంటివి ఒక ఆదర్శం నిలబడడానికి ముఖ్యం. గత రెండు కాలాలుగా 400 ఎకరాల్లో ఏ.సి.ఎఫ్. నుండి ఎటువంటి ఉత్పాదక సహాయం లేకుండా రైతులు శ్రీ వరి సాగు పద్ధతిని అవలంభించారని నమోదుచెయ్యబడింది. దీనినిబట్టి శ్రీవరి సాగు చిన్న చేతిసాయంతో నిలబడగలదనీ, దాని విస్తరణకు ఒక గడువుకి మించి ఆధారం అవసరంలేదనీ రుజువవుతోంది.

## నేర్చుకున్న కొన్ని పాఠాలు

శ్రీవరిసాగు ప్రోత్సాహక కార్యక్రమాలు అందించిన పాఠాలు:

**పేదవారిని ఎంచుకోవడం :** పేద మరియు అవసరం వున్న రైతుల ఎంపిక ద్వారా, ఇటువంటి మధ్యవర్తిత్వాలు విజయవం తమౌతాయి, వారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా తీసుకుంటారు కావున. ఈ ఎంపిక చాలా కీలకమైనది. ఏ.సి.ఎఫ్. నిరుపేదలైన రైతులను గుర్తించుటకోసం అనేక కేంద్రీకృత సమూహాలతో చర్చలు జరిపింది. మొదటి మూడు సమావేశాల్లో ఏ.సి.ఎఫ్., సాగు పద్ధతులను విశదీకరించడమే కాకుండా ఆ గ్రామంలోని రైతులను ఒప్పించే నేర్పుగల కొంతమంది తెలివిగల పేద రైతులను ఎంపికచేసుకుంది.

**జవాబుదారీతనాన్ని నెలకొల్పడం :** ఉచితంగా ఇవ్వడం వలన జవాబుదారీతనాన్ని నెలకొల్పలేము అని ఏ.సి.ఎఫ్. తన మొదటి సంవత్సరంలోనే తెలుసుకుంది. ఉచితంగా నమోదుచేసుకుని శిక్షణపొందిన రైతులు, సాగుపద్ధతిని అనుసరించడానికి వ్యతిరేకించారు. ఫలితంగా ఉత్పాదక సహాయం వ్యర్థమైంది. రెండవ సంవత్సరం మొదలుకొని నమోదుచేసుకోడానికి నగదు సహకారం తీసుకుని ఒక్కసారే కాకుండా, దశలవారీగా ఉత్పాదక సాయం అందించారు. సాగుపద్ధతులను అనుసరించని రైతులు ఉత్పాదకసాయం పొందేవారుకాదు. ఉచిత సవారీలు తప్పుకొన్నారు.

**వ్యూహం, ఎప్పుడూ స్థిరం కాదు:** మొదట్లో, ఏకకాలంలో సేంద్రీయ వ్యవసాయము మరియు శ్రీవరి సాగు ప్రోత్సహించండం, క్రమంగా ఒక 5 ఏళ్ళలో పూర్తిగా సేంద్రీయ వ్యవసాయానికే తరలిపోయే సేంద్రీయ ఉత్పాదకాలకే ప్రచారం చెయ్యడం అనే ప్రణాళిక వుండేది. కానీ వెంటనే, దీనితో పనికాదు, రైతులకు వారి ప్రాధాన్యతలు వుంటాయి అనే పాఠం తెలిసొచ్చింది. ఏ.సి.ఎఫ్. తన వ్యూహాన్ని మార్చుకుని, పరిధిని తగ్గించుకుని, రైతులకు అవసరమయ్యే సమాచారం అందించి వారికి నచ్చింది ఎంచుకునే అవకాశం కల్పించింది. ఏ.సి.ఎఫ్. కోరిక, ముందుగా రైతులలో శ్రీవరి సాగుపై విశ్వాసం కల్పించి, ఆ తరువాత క్రమంగా వారిని అందుబాటులోని స్థానిక వనరుల ద్వారా సేంద్రీయ వ్యవసాయంలో నిలదొక్కుకునే శక్తి కలిగేట్టు చేయడం.

**సాధారణ మరియు అందుబాటులోని పరిష్కారాలు:** భూమి అభివృద్ధికి మరియూ భూసార నిర్వహణకూ, వాటాపంటలు ప్రబలంగా వున్న ప్రాంతాలలో పరిస్థితి రైతులకు వ్యతిరేకం గా వుంది. ఏ.సి.ఎఫ్. సూచించిన పరిష్కారాలు తక్కువ భారం, తక్కువ పెట్టుబడి తీవ్రత కలిగి వుండడం, స్థానిక వనరులను వుపయోగించుకోవడం మూలాన, రైతులు త్వరగా ఆ పద్ధతులను స్వీకరించడం గమనించారు.

**రైతుల ప్రమేయం విజయానికి కీలకం:** ప్రాథమిక వాటాదారులైన రైతుల ప్రమేయం ప్రతీ దశలో అవసరం. వారిని సంప్రదించి, వారికి సరైన మార్గం ఎన్నుకునే స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం వుంది.



*శ్రీవరి సాగు మరియు సాంప్రదాయ వరిసాగు పద్ధతులలో సాగుచేసిన మొక్క పెరుగుదలలోని వ్యత్యాసాన్ని చూపిస్తున్న రైతు*

ఉదాహరణకి, మొదటి రెండు కాలాలలో ఏ.సి.ఎఫ్. రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలు అందించడానికి ప్రయత్నించింది. కానీ ఏ.సి.ఎఫ్. వెంటనే, రైతుల ప్రాధాన్యతలు వేరని, వారు మనం ఇచ్చింది ఎంచుకోరనీ గ్రహించింది.

రైతులందరినీ రైతుసంఘాల నిర్వహణలో కలపడం మూలాన సమిష్టి నిర్ణయాలకు మరింత బలం చేకూరింది. రైతు సంఘాలు ఎవరిని ఎంపిక చేసుకోవాలి, అంతేగాక సామర్థ్యానికి తగ్గ అవసరాలను ఎలా నిర్మించుకోవాలి లాంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోగలిగింది.

## లక్ష్యాన్ని దాటి

కొన్ని సంవత్సరాలుగా శ్రీవరిసాగుకి హౌరా జిల్లాలో, ప్రోత్సాహక ఫలితాలిస్తుందన్న గౌరవం మరియు గొప్ప సామర్థ్యం వుందని గమనించారు. పరిమితులున్నప్పటికీ, రైతులు ఈ పద్ధతి నుండి ఎక్కువ లబ్ధి పొందారు. సంబంధిత వాటాదారులతో దృఢమైన పరస్పర సంబంధాలు కలిగి ఉండడం వలన వివిధ వాటాదారులతో చురుకైన సామర్ధ్య పెంపు మరియు ప్రేరణ కార్యక్రమాలు చేపట్టడం, రైతు రైతుకు మధ్య ఇచ్చిపుచ్చుకోవడాలు సాధ్యపడేలా చెయ్యడం జరిగింది. సాగులోని ప్రతి కీలకమైన దశలో స్థిరంగా చేయిపట్టుకుని నడిపించడానికి సాయపడింది.

ఏ.సి.ఎఫ్. ఊహ ప్రకారం శ్రీవరి సాగు విస్తరణకు పరిశోధన ఒక ముఖ్య సాధనం, ప్రధానంగా ఎన్.జి.ఓ.లు మరియు రైతుల ప్రచారం మూలంగా, శ్రీవరిసాగు అనే ఒక పద్ధతి రైతు పొలం నుండి ఉద్భవించి అభివృద్ధి చెందింది. ఈ పరిశోధన ద్వారా

విలువైన సమాచారం అందుతుందన్న అంచనాలవల్ల, దీని సహాయంతో ప్రతి వాటాదారు శ్రీవరిసాగును అంగీకరించి ఆత్మవిశ్వాసంతో దాని వ్యాప్తికి సహాయపడతారు. ఈ లక్ష్యంతో ఒక 3 సంవత్సరాల పరిధిలో పరిశోధన ప్రాజెక్టు సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ మరియు అల్లైడ్ ట్రస్ట్ (ఎస్.డి.టి.టి.) తోడ్పాటుతో బిధాన్ చంద్ర కృషీ విద్యాలయా (బి.సి.కే.వి.), అంబుజా సిమెంట్ ఫౌండేషన్ (ఏ.సి.ఎఫ్.) మరియూ రాజార్హత్ పి.ఆర్.ఎస్.ఏ.ఆర్.ఐ. అను సహవ్యవస్థల ద్వారా అమలు చేయబడింది. రాష్ట్రస్థాయిలో శ్రీవరిసాగు విస్తరణకోసం, దాని ఉన్నతికోసం, రాష్ట్రంలోని అన్ని సంస్థలూ వ్యక్తుల సమిష్టి కృషి ఎంతో అవసరం. ఇటువంటి భాగస్వామ్యం మొదలుపెట్టడానికి, 2009వ సంవత్సరంలో ''బంగ్లార్ శ్రీ వరిసాగు'' అనే పేరుతో, 29 సంస్థలూ, వ్యక్తులతో కలిపి, శ్రీవరిసాగు ప్రచారానికి ఒక సంఘం పశ్చిమ బెంగాలులో ఏర్పడింది. ఏ.సి.ఎఫ్. అందులోని ప్రముఖ సభ్యులలో ఒకటి.

''బంగ్లార్ శ్రీవరిసాగు'' కార్యక్రమం శ్రీవరిసాగు విస్తరణ అవకాశాలను కొనసాగిస్తూ, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలూ మరియు విభాగాలు, వరి ఉత్పత్తి చేసే కుటుంబాలకు మరింత చేరువవడానికి కృషి చేసి వారితో ఎక్కువగా పాల్గొనేట్టు చేస్తుంది.

ఏ.సి.ఎఫ్. పంటల ప్రదర్శన ఒక ప్రారంభం మాత్రమే. ఇది రైతులకు ఒక అవకాశం చూపించడానికి సహాయపడింది. అయితే కేవలం శ్రీవరి సాగుకు సంబంధించిన వారి మధ్యన ఏర్పడే ఒక సమన్వయ విధానం ద్వారా మాత్రమే శ్రీవరి సాగు సుదూరాలు వ్యాప్తి చేందేందుకు సహాయపడుతుంది. ఆహారభద్రత సమస్యను పరిష్కరించడానికి ఇది ఎంతో అవసరం.

## కృతజ్ఞతలు


నన్ను ప్రోత్సహించిన డైరెక్టర్ ఏ.సి.ఎఫ్., మిస్సెస్ పెర్ల్ తివారీ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. విలువైన మార్గదర్శకత్వం మరియు మద్దతు ఇచ్చిన ఏ.పి.ఎం., ఏ.సి.ఎఫ్., పశ్చిమ బెంగాల్, మిస్టర్ ప్రభాకర్ కేఆర్ మిశ్రా గారికి కూడా ఋణపడి వున్నాను. ఏ.సి.ఎఫ్.లోని నా సహోద్యోగులందరికీ వారి నిజాయితీగల మరియు ఆహ్లాదకరమైన కృషికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హౌరా జిల్లాలోని గ్రామాల ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ◆

**Amitesh Chandra**
Project Officer,
Ambuja Cement Foundation, Sankrail, Howrah
Email: amitesh.chandra@yahoo.com,
amitesh.chandra@ambujacement.com

ఆంగ్లమూలం :

లీసా ఇండియా, సంపుటి 15, సంచిక 1, మార్చి 2013

**LEISA INDIA Language Editions**



Kannada, Telugu, Tamil, Oriya, Hindi, Marathi and Punjabi




గ్రామంలోని ఈ-అరిక్ కేంద్రం

# ఈ-అరిక్ కేంద్రం

## రైతులకు అవగాహనను కలిగించడంలో ఐ.సి.టి. వినియోగం

**ఆర్.శరవణన్**

**సమాచారాన్ని అందుకోవడం మరియు విజ్ఞానాన్ని పంచుకోవడాన్ని మెరుగైన రీతిలో అందుబాటులోకి తేవడానికి ఐ.సి.టి. ఆధారిత వ్యవసాయ విద్య వ్యవసాయ వర్గాలకు సాధికారతనిచ్చే అవకాశాన్ని కలిగివుంది. ఈశాన్య భారత దేశంలో ఉన్న విజ్ఞాన కేంద్రాలు, ఐ.సి.టి.ని అటువంటి ఒక విద్యా విధాన సంబంధిత సాధనంగా చేసిన ఒక ప్రయత్నం ఇది.**

భారతదేశంలో ఈశాన్య ప్రాంతంలో ఉండే గిరిజన రైతు వర్గాలు తగిన వ్యవసాయ సంబంధిత సమాచారం అతి తక్కువగా అందుబాటులో వుండే అత్యంత వెనుకబడినవారిలో ఒకరుగా మిగిలిపోయి ఉన్నారు. ఈశాన్య భారత్‌లో వ్యవసాయ పరిశోధన మరియు విస్తరణ సంస్థలలో పరిమితమైన సాంకేతిక మానవ వనరులు ఒక శాశ్వత సమస్యగా ఉంది. 2008 లో తూర్పు సియాంగ్ జిల్లాలో విస్తరణ సేవలో ఉన్న సిబ్బందీ, రైతులకు ఉన్న నిష్పత్తి అట్టడుగు స్థాయిలో 1:4090గా ఉండేది. దీనితోపాటూ రవాణా మరియు కమ్యూనికేషన్ సౌకర్యాలు లేకపోవడం, పరిమితమైన ఆర్థిక సహకారం, కష్టంగా ఉండే మైదాన ప్రాంతాలు, చుట్టూ కొండలతో నిండి వుండే హద్దులు మరియు తరచుగా సంభవించే ప్రకృతి వైపరీత్యాలు, తక్కువగా వుండే మౌలిక సదుపాయాలు వంటివి సమాచారం అందుబాటులో ఉండడాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయి. ఈ విధంగా సమాచారం అందుబాటులో లేకపోవడం అన్నది

తక్కువగా ఉన్న వ్యవసాయ ఉత్పాదనలో స్పష్టంగా కనిపిస్తోంది ముఖ్యంగా, వరిపంట విషయంలో భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికంటే ఈ ప్రాంతంలోని ఉత్పాదకత అతి తక్కువ (1.76 ట/హె).

వ్యవసాయానికి సంబంధించిన సమాచార మార్పిడికోసం ప్రస్తుత పరిస్థితిని, అలాగే భవిష్యత్ సమాచార అవసరాలను గురించి తెలుసుకోవడానికి, 2007లో ఎంచుకోబడిన కొన్ని గ్రామాలలో ఒక సర్వే నిర్వహించబడింది. కేవలం 4 శాతం రైతులకు మాత్రమే ఈ వ్యవసాయ సమాచారం క్రమంతప్పకుండా అందుబాటులో ఉన్నట్లు ఫలితాలు తెలియజేశాయి. వరి పండించే గిరిజనరైతులు చాలామంది చీడ మరియు తెగుళ్ల నివారణకు సంబంధించిన సమాచారం యొక్క అవసరం ఎంతో ఉందని అన్నారు. స్థానిక వర్గాలకు సమాచార సాధనాల అందుబాటు మరియు ఆ సాధనాల వినియోగంపై కూడా ఈ సర్వే దృష్టిని పెట్టింది. అతి కొద్దిమంది రైతులు మాత్రమే సెల్‌ఫోన్లను కలిగివుండగా, చుట్టుపక్కల మూడు గ్రామాలలో ఎవరూ కూడా ఒక కంప్యూటర్ కలిగి వుండడం గానీ లేక ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండడం గానీ లేదు. నిజానికి, సగానికి పైగా కుటుంబాలలో విద్యుత్ సరఫరా కూడా లేదు.

రైతులలో నెలకొనివున్న నిరుత్సాహపరిచే వ్యవసాయ సంబంధిత విజ్ఞానం మరియు విస్తరీకరణ సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని 2007 మధ్యకాలంలో ఈ-అరిక్ (ఈ-అగ్రికల్చర్) అని పిలువబడే ఒక ఐ.సి.టి. ఆధారిత ప్రయత్నం, చౌరవ ప్రారంభించబడింది. మొదటి విలేజ్ నాలెడ్జ్ సెంటర్ (వి.కె.సి) (గ్రామ విజ్ఞాన కేంద్రం) అరుణాచల్ రాష్ట్రంలోని తూర్పు సియాంగ్ జిల్లాలో గల యాగ్ రంగ్ అనే గ్రామంలో నెలకొల్పబడింది.

## ఈ-అరిక్ విలేజ్ నాలెడ్జ్ సెంటర్ (గ్రామ ఈ-వ్యవసాయ విజ్ఞాన కేంద్రం)

రైతులు ఈ వి.కె.సి. సౌకర్యాన్ని వినియోగించుకోవడానికి వీలు కలిగిస్తూ రిసెర్చ్ ఫెలోస్ (పరిశోధకులు) మరియు కంప్యూటర్ బోధకుడు (ఇన్‌స్ట్రక్టర్)తో ఉండే ప్రాజెక్ట్ బృందం ఒకటి ఏర్పాటు చేయబడింది. ఈ సేవలను వినియోగించుకోవడానికి రైతులు తమ వివరాలను నమోదు చేయించుకోవలసి వుంటుంది. ప్రస్తుతం ఈ ఈ-ఆరిక్ విధానం కింద 12 సుదూర ప్రాంత గ్రామాలనుండి 500 మంది రైతులు నమోదుకాబడ్డారు. ఐ.సి.టి. ఆధారిత సమాచారం రైతులకు అందుబాటులో ఉండేటట్లు ఈ ప్రాజెక్ట్ బృందం సహకరిస్తూ ఉంటుంది. సుదూర ప్రాంతాలలోని ఇతర వ్యవసాయ నిపుణులతో సంప్రదింపులలో పాల్గొనడానికి కూడా వీరికి ఈ ప్రాజెక్ట్ బృందం తోడ్పాటు ఇస్తుంది. కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం (సి.ఏ.యు.) మరియు కృషి విజ్ఞాన కేంద్రం ఉభయులూ కూడా సాంకేతిక సహకారాన్ని అందిస్తారు. మొత్తం ప్రాజెక్ట్ అమలుచేయడానికి మరియు రైతులకు శాస్త్రీయ సలహాలు అందించడం వంటి సేవలనందించే బాధ్యత సి.ఎ.యు. వహిస్తూ ఉండగా, కె.వి.కె. వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమాలను, ప్రత్యక్ష ప్రదర్శన (డిమాన్‌స్ట్రేషన్)లను నిర్వహిస్తూ, తదుపరి కార్యకలాపాలపై తీసుకోవలసిన చర్యలను అనుసరిస్తూ ఉంటుంది. ప్రాజెక్ట్ బృందం, గ్రామ సభ సభ్యులు మరియు రైతులు కలిసి ఏర్పాటైన ప్రాజెక్ట్ సలహా సంఘం (ఎడ్వైజరీ కమిటీ) క్రమ పద్ధతిలో పర్యవేక్షణ, అజమాయిషీ చేస్తూ ప్రాజెక్ట్ కార్యక్రమాల నాణ్యతను నియంత్రించే బాధ్యతను కలిగి ఉంటుంది.

## సమాచారాన్ని ఇచ్చి, పుచ్చుకోవడం

ఈ-ఆరిక్ కేంద్రాల ద్వారా ఎంతో సమాచారాన్ని పంచుకోవడం జరుగుతోంది. ఈ-ఆరిక్ ప్రాజెక్ట్ సిబ్బంది ప్రతి రైతును నెలకి కనీసం రెండు సార్లు కలుస్తూ ఉంటారు. పంటల పరిస్థితులను మరియు చీడ, పీడలను, తెగుళ్లను, పోషకాల లోపాలను మరియు మొక్కల యొక్క దేహధర్మంలోని (పనితీరు) సమస్యలను కనిపెట్టి చూడడానికి ప్రాజెక్ట్ సిబ్బంది క్రమం తప్పకుండా పొలాలను సందర్శిస్తూ ఉంటారు. పొలంలోనే ఐ.సి.టి.లను ఉపయోగిస్తూ ఈ విషయాలన్నింటిని డిజిటల్ సౌకర్యంతో వ్రాతపూర్వకంగా భద్రపరుస్తూ (డాక్యుమెంట్ చేస్తూ) ఈ-మెయిల్ మరియు వెబ్-క్యామ్ ద్వారా వాటిని కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉండే ఈ-ఆరిక్ పరిశోధనాలయం సిబ్బందికి పంపుతారు. స్థానికంగా చదువుకున్న యువ రైతులు కూడా ఈ కార్యకలాపాలలో శిక్షణ అందుకుని, రైతులకు సహాయాన్నందించే ఫార్మర్ ఫెసిలిటేటర్లుగా పని చేస్తూ వుంటారు. ఈ సమస్యలను నిపుణులు విశ్లేషిస్తారు. అవసరమైతే వీరు పొలాలను కూడా సందర్శిస్తారు. ఈ-మెయిల్ ద్వారా సలహాలు, సిఫార్సులకు సంబంధించిన సమాచారమంతా ఈ-ఆరిక్ గ్రామ విజ్ఞాన కేంద్రాలకు అందించబడుతుంది. సంబంధిత రైతులకు ఫోన్ ద్వారా కూడా సమాచారం అందచేయబడుతుంది. ముఖాముఖి సమాచారం అందించడం రైతు-సహాయకారులు (ఫార్మర్ ఫెసిలిటేటర్లు) చేస్తారు.

ఈ ప్రాజెక్ట్ బృందం స్పష్టమైన డాక్యుమెంటేషన్ (సమాచారాన్ని వ్రాసి భద్రపరచి పెట్టడం), ఉదాహరణకి చీడపీడల వివరాలు, పంట చరిత్ర వంటివి డిజిటల్ రూపంలో దాచి ఉంచడం వంటిది చేపట్టింది. ఇది సంబంధితులందరికీ ఒక రిసోర్స్ రిఫరెన్స్ (సంబంధిత సమాచారాన్ని సూచించే ఆధారం)గా పనిచేస్తుంది. సమాచారాన్ని అందించడం, వ్యాప్తి చేయడం తోబాటు ముఖ్యమైన పంటలపై (వరి మరియు ఖాసీ మాండరిన్ బత్తాయి) సేద్యంపై సలహాలు కూడా అందించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ మరియు వాతావరణ సమాచారం, సేద్యం పై నిర్వహించే శిక్షణాతరగతుల గురించిన ప్రకటనలు, పరిపాలన,

ఆరోగ్యం, విద్యారంగాలకు సంబంధించిన సమాచారం, సర్వే నివేదికల ఫలితాలు, వార్తాసమాచార పత్రికలు (న్యూస్ లెటర్స్) మరియు రైతు శిక్షణా నివేదికలు మొదలైనవి ప్రాజెక్ట్ వెబ్ పోర్టల్ (www.earik.in)లో ప్రచురించబడతాయి. కంప్యూటర్ విద్యపై సమాచారం, సాధారణ అభివృద్ధి మరియు రైతులకు, పాఠశాల పిల్లలకు పర్యావరణంపై అవగాహన కల్పించే సమాచారంతో పాటు కొంత ఈ సమాచారం కూడా ఈ-ఆరిక్ కేంద్రాలలో నోటీస్ బోర్డులపై ప్రదర్శింపబడుతుంది.

అంతేకాక, వ్యవసాయానికి సంబంధించిన మల్టీమీడియా ప్రదర్శనలు, ఆన్-ఫామ్ (తోటల లోనే) శిక్షణ మరియు డెమాన్స్ట్రేషన్లు (ప్రత్యక్షంగా చేసిచూపడం) వంటివి కూడా క్రమం తప్పకుండా ఈ-ఆరిక్ ప్రాజెక్ట్ సిబ్బందిచే నిర్వహించబడ్డాయి. ఉత్తమ ఆచరణ పద్ధతులను వినూత్నమైన విధానాలతో, అంటే రైతు నుండి రైతుకు సందేశాలనివ్వడం మరియు స్థానిక స్వయం సహాయక బృందాలు వంటివాటితో వ్యాపింపచేయడం జరిగింది.

## దీని ప్రభావం

వర్మికంపోస్ట్ (వానపాములతో తయారుచేసే ఎరువు) తయారీ మరియు వినియోగం, నత్రజనిని స్థిరీకరించడానికి చిక్కుడు జాతి పంటలు, నీటిని నిలుపుకోవటానికి గట్లు, హద్దుల వంటి కట్టడాలు, వ్యవసాయ-అడవుల పెంపకం, పంటల మార్పిడి, దేశవాళీ పద్ధతులలో చీడ, తెగుళ్ల నిర్మూలన, మొదలైనటువంటి అనేక సుస్థిర వ్యవసాయ పద్ధతులను రైతులు అమలుచేశారు. అయితే సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్, శ్రీవరిసాగు విషయానికొచ్చేసరికి, 2010లో కేవలం ఇద్దరు రైతులు మాత్రమే దీనిని అమలుపరచారు. మరింతమంది రైతులను ఒప్పించడానికి మరి కొంత సమయం పట్టవచ్చు, ఎందుకంటే కొన్ని తరాలపాటు వారిచే అనుసరించబడుతున్న సాధారణ వ్యవసాయ పద్ధతులకు ఇది పూర్తిగా భిన్నమైనది.

మరొక ప్రోత్సాహకరమైన ఫలితం ఏమిటంటే చాలామంది రైతులు పోడు వ్యవసాయం వంటి బదిలీ వ్యవసాయానికి స్వస్తిచెప్పారు. పాతకాలపు 'స్లాష్ అండ్ బర్న్' తరహా వ్యవసాయం నుండి స్థిరమైన సేద్యానికి చేరువవుతూ ఇంచుమించు 55 శాతం రైతులు వారి 'ఝుమ్' తోటలలో కొత్తగా మాండరిన్ బత్తాయి తోటలను వేశారు.

అమలుచేసిన మూడేళ్ల తరువాత ఇంచుమించు 42 శాతం ఈ-ఆరిక్ లబ్ధిదారులు వరి ఉత్పత్తి పెరిగినట్లు నివేదించారు. అలాగే 29 శాతం రైతులు కూడా తమ ఖాసి మాండరిన్ బత్తాయి పంటలలో ఉత్పత్తి పెరిగినట్లు నివేదించారు. 500 ఈ-ఆరిక్ లబ్ధిదారులు వరి పంటపై సగటు ఆదాయం రూ.16809 మేరకు మరియు ఖాసి మాండరిన్ బత్తాయిపై రూ.5251 మేరకు


వ్యవసాయ పద్ధతుల గురించిన వీడియోలను చూస్తున్న రైతులు

పెరిగినట్లు అంచనా వేయబడింది.

పంట ఉత్పత్తికి తోడ్పడడంతోపాటుగా ఈ-ఆరిక్ సలహా సేవలు, సమాచారం అందుకోవడానికి రైతులు వెచ్చించే సమయాన్నీ, ఖర్చును ఆదా చేయడంలో సహాయపడ్డాయి. సాంప్రదాయబద్ధమైన విస్తరణ సేవలతో పోల్చి చూసినపుడు ఈ విధానంలో రైతులు సంవత్సరానికి ఇంచుమించు రూ.2460 వరకూ వారి ప్రయాణ ఖర్చులపై ఆదా చేయగలిగారు.

## వ్యవస్థను మరింతగా వృద్ధిచేయడం

ఐ.సి.టి.ల ఉపయోగం వ్యవసాయ సలహా సేవలపై చూపిన ప్రభావాన్ని క్రమం తప్పక మదింపుచేయడం జరిగింది. అలాగే ఈ ఫలితాల ఆధారంగా ప్రాజెక్టు కూడా మరింతగా సంస్కరించబడి, గిరిజన రైతులలో మరింత మెరుగైన సమాచార, విజ్ఞానపరమైన అందుబాటును కలుగజేయడానికి వీలుగా ప్రాజెక్ట్‌లో మరికొన్ని కార్యకలాపాలు చేర్చబడ్డాయి. దీనిని మరింతగా పెంచుకునే ముందు అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. ఉదాహరణకు గిరిజన ప్రజలలో మాట్లాడే భాష, 'ఆది' -మాండలీకం వ్రాయడానికి లిపి ఏమీ లేదు. అందుచేత రైతులకు సమర్ధవంతంగా, సులువుగా అర్ధం అవడానికి ఒకేసారిగా ఇంగ్లీష్‌తో పాటూ హిందీ భాషలో సమాచారాన్ని తర్జుమా చేసి వినిపించడం జరిగేది. ప్రచురణలలో ఆది-మాండలీక భాష ఇంగ్లీషు అక్షరాలలో అందించడం జరిగేది. అలాగే, ప్రాజెక్ట్ ఎదుర్కోవలసి వచ్చిన సవాళ్లలో అతి పెద్ద సవాలు ఒకటి విద్యుత్ ఓల్టేజ్‌లో సంభవిస్తూ ఉండే హెచ్చు-తగ్గులు మరియు తరచుగా సంభవిస్తూ ఉండే విద్యుత్ అంతరాయాలు. ఈ సమస్య బ్యాటరీ బ్యాక్-అప్స్‌తోనూ, యూనివర్సల్ పవర్ సప్లై (యు.పి.ఎస్.) సౌకర్యంతోనూ మరియు స్టెప్అప్ ఇన్వర్టర్స్ అనే పరికరాల ఉపయోగంతోనూ అధిగమించడం జరిగింది. ఆన్-లైన్ సౌకర్యంతో ఉండే సంబంధం విఫలమైనప్పుడు ప్రత్యామ్నాయంగా ఆఫ్‌లైన పద్ధతిలో సమాచారాన్ని అందుబాటులో వుంచడం జరిగింది.

పరిమితులను అధిగమించి, రైతులు వెలిబుచ్చిన ప్రోత్సాహకరమైన

అభిప్రాయాలు (ఫీడ్ బ్యాక్), మరియు రైతులు చూపిన ఆసక్తి ఆధారంగా ఈ-ఆరిక్ ప్రోజెక్ట్ భావన హైదరాబాద్‌లోని సి-డాక్ సంస్థ వారి సహకారంతో 10 ఈ-విలేజ్ (గ్రామాల) కేంద్రాలను 2008లో స్థాపించడంతో మొత్తం జిల్లాకంతటికీ విస్తరించబడి, మరియు 4 గ్రామాలలో గిరిజన రైతులలో మెరుగైన వ్యవసాయ విజ్ఞాన విస్తరణకు వీలుగా నాబార్డ్ (NABARD) వారి సహకారంతో ఈ-అగ్రి కియోస్క్ ప్రోజెక్ట్ ద్వారా ఈ కార్యక్రమం కొనసాగించబడడం జరిగింది.

## నేర్చుకున్న పాఠాలు

ప్రచారం చేయడానికి, వ్యాపింపచేయడానికి అవసరాన్ని బట్టి మరియు రైతులకోసమే ఉద్దేశింపబడిన అంశాలు సిద్ధంగా లభించడంలేదు. ఆధునిక సాంకేతికపరిజ్ఞానంతో పాటుగా స్థానిక నవకల్పనలు మరియు ఐ.టి.కె.లు (సాంప్రదాయ సాంకేతిక పద్ధతులు) తగినరీతిలో సంస్కరించబడిన తర్వాత ఐ.సి.టి.లచే వ్యాప్తిచేయబడడం ఎంతైనా అవసరం.

సుస్థిర వ్యవసాయ పద్ధతులను అమలుచేయడం, ఆశించినంత మేరకు మార్పులను తీసుకురావడం, కేవలం సమాచారం అందిచడంతో సాధ్యపడదు. తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించడాన్ని ప్రత్యక్షంగా చేసి చూపించాలి, అలాగే క్షేత్రస్థాయి పరిస్థితులకు తగిన వనరులు కూడా అందుబాటులో ఉండేటట్లు చేయాలి. వ్యవసాయ పద్ధతులపై సమాచారం మరియు విజ్ఞానం - మిగతా సంబంధాలతో (లింకేజెస్) పాటుగా - ఫార్వర్డ్ లింకేజెస్ (వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, విత్తనాలు) మరియు బ్యాక్‌వర్డ్ లింకేజెస్ (పంట పండిన తర్వాత అనుసరించవలసిన సాంకేతిక పరిజ్ఞానం మరియు మార్కెట్) చూడడం కూడా వ్యవసాయ పద్ధతులను అమలుచేయడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. సమాచారాన్ని వ్యవసాయ సంబంధిత ఆచరణలోకి మార్చడానికి ఇది చాలా అవసరం.

వ్యవసాయ పద్ధతులపై సమాచారం మరియు విజ్ఞానంతోపాటు మిగతా ముందు, వెనుక సంబంధాలు (లింకేజెస్) ఏర్పరచడం, వ్యవసాయ పద్ధతులను అమలుచేయడంలో ప్రధానమైన అంశం. ఐ.సి.టి. ఆధారిత విస్తరణ విజ్ఞానాన్ని విజయవంతంగా అమలుచేయడానికి, అలాగే దాని నిలకడకు, స్థిరత్వానికి, వ్యవసాయ, ఉద్యాన (తోటల పెంపకం) శాఖలు, మత్స్యశాఖ, కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు ప్రయివేటుగా వ్యవసాయ రంగంలో విజ్ఞానాన్ని అందించేవారు అంటే ఎస్.జి.ఓ.లు, వ్యవసాయ ఉత్పత్తి పదార్థాల అమ్మకందారులు, వ్యవసాయ-వ్యాపార సంస్థలు మొదలైన సంస్థలను కూడా కలుపుకోవడం ఎంతో కీలకం. ◆

**R Saravanan**
Associate Professor (Communication) School of Social Sciences College of Post Graduate Studies Central Agricultural University (CAU) Umiam, Barapani – 793 103, Meghalaya, India
E-mail: saravananraj@hotmail.com / saravanancau@gmail.com

ఆంగ్లమూలం :

లీసా ఇండియా, సంపుటి 15, సంచిక 3, సెప్టెంబర్ 2013

*మొబైల్ ఫోన్ ద్వారా పొలంలోని పరిస్థితిని నమోదు చేస్తున్న ఫార్మర్ ఫెసిలిటేటర్ (రైతు సహాయకుడు)*

